www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com






BHUVI
Alkaline Water

Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.

For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 131 | శనివారం 30, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00


# మేడిగడ్డ... అవినీతి అడ్డ

- కాళేశ్వరం ప్రారంభించినప్పటి నుంచి అనుమానాలు
- ఇప్పటి వరకూ కేసీఆర్ స్పందించలేదు
- కాళేశ్వరం కంటే ప్రాణహితే ఉత్తమమైనది
- ప్రాజెక్టు వ్యయాన్ని రూ.80 వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు
- మేడిగడ్డ కుంగడమే కాదు.. అన్నారం బ్యారేజీ కూడా డ్యామేజీ
- ఇంకా సుందిళ్లను పరిశీలించాల్సి ఉంది
- ప్రాణహిత ప్రాజెక్టును చేపడతాం
- కాళేశ్వరంపై త్వరలో న్యాయ విచారణకు ఆదేశిస్తాం
- మేం లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు ఈఎన్సీ లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇవ్వాలి"
- మంత్రుల బృందం

మేడిగడ్డ కుంగడం బాధాకరమని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన మంత్రుల బృందం వాపోయింది. మేడిగడ్డ కుట్రకోణం కచ్చితంగా బయటపెడతామని మంత్రుల బృందం తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదుగురు మంత్రుల బృందం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించింది.






జిల్లా ట్యాబ్లయిడ్‌లో

వివరాలు 2లో..


## ఘోర ప్రమాదం.. ఆయిల్ ట్యాంకర్ పేలి 40 మంది మృతి



జిల్లా 2లో

లైబీరియాలోని టయోటాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 40 మంది మృతి చెందారు. ప్రమాదంలో మరో 83 మందికి గాయాలయ్యాయి.

## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

జిల్లా 2లో



ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కృషి చేస్తున్నది. ఎప్పటికప్పుడు రవాణారంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ.. వినూత్న పద్ధతుల్లో ప్రయాణికులకు చేరువవుతున్నది.

## అయోధ్య ఈవెంట్‌కు వెళ్లనున్న సోనియా గాంధీ..!

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయాన్ని .. జనవరి 22వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు ఆహ్వానాలు వెళ్లాయి. అయితే ఆ ఈవెంట్‌కు కాంగ్రెస్ నేత సోనియా గాంధీ హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రామజన్మభూమిలో ఆలయ ప్రారంభోత్సవానికి రావాలంటూ సోనియాతో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరీలకు ఆహ్వానం వెళ్లింది. వచ్చే ఏడాది ఆరంభంలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ అంశం కీలకంగా మారింది. మతపరమైన అంశం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఎలా అయోధ్య ఇన్విటేషన్‌పై రియాక్ట్ అవుతుందన్న సందేహాలు ఉండే. కాంగ్రెస్ పార్టీ నేతలు భిన్నఅభిప్రాయాలు కూడా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో 18 కరోనా కేసులు నమోదు



హైదరాబాద్ , అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో కరోనా కేసుల వ్యాప్తి క్రమ క్రమంగా పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో 18 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. మొన్న కూడా కేసులు పదుల సంఖ్యలో నమోదు అయ్యాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో 100 కు చేరువలో కోవిడ్ కేసులు ఉన్నాయి. హైదరాబాద్ లో అత్యధికంగా కేసులు నమోదు అవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. మేజర్ గా ఉస్మానియా, గాంధీ, ఫీవర్, చెస్ట్ ఆసుపత్రులలో కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు వైద్యులు కోవిడ్ భారిన పడ్డారు. న్యూ ఇయర్ వేడుకల్లో మరిన్ని పాజిటివ్ కేసులు నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు అధికారులు. దీంతో అప్రమత్తంగా లేకపోతే ముప్పు తప్పదు అంటున్నారు వైద్యులు.

## రామ్ గోపాల్ వర్మపై మహిళా కమిషన్‌కు బర్రెలక్క ఫిర్యాదు.!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

టాలీవుడ్ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బర్రెలక్క (శిరీష) రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. తనపై అనుచిత



వ్యాఖ్యలు చేసినందుకు గాను ఈ ఫిర్యాదు చేసినట్లు బర్రెలక్క తెలిపింది. ఇంతకీ అసలు విషయం ఏంటంటే.. వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా మూవీ వ్యూహం. ఈ సినిమా డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. సినిమా విడుదలను జనవరి 11వరకు తెలంగాణ హైకోర్టు సస్పెండ్ చేసింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బర్రెలక్క రామ్ గోపాల్ వర్మ ప్రస్తావిస్తూ.. ఊరు పేరు తెలియని ఒక అమ్మాయి తెలంగాణలో బర్రెలక్కగా ఫేమస్ అయిపోయింది. బర్రెలక్క అంటే బర్రెలను కాస్తాది. అయితే బర్రెలను కాసే ఒక అమ్మాయి పాపులర్ అయిపోతే ఈయన సూపర్ స్టార్ (పీకే) అయ్యి ఉండి అక్కడ బర్రెలక్క అయిపోయాడు. అంటూ తనదైన శైలిలో సెటైరికల్ కామెంట్ చేశారు వర్మ. దీంతో ఈ కామెంట్స్ ను సీరియస్‌గా తీసుకున్న బర్రెలక్క.. ఆమె తరపు న్యాయవాది రాజేశ్ కుమార్ సహాయంతో తెలంగాణ మహిళా కమిషన్ కు రామ్ గోపాల్ వర్మపై ఫిర్యాదు చేసింది.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా విరాహత్ అలీ

వార్త 2లో



2 లో..

## జనవరి 22న అద్వానీని అయోధ్యకు తీసుకురండి..

రామజన్మభూమి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీజేపీ సీనియర్ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ వచ్చే ఏడాది జనవరిలో జరిగే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరుకావడం లేదని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపిన విషయం తెలిసిందే. కానీ వీహెచ్‌పీ మాత్రం ఆ ఇద్దరిని ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.

# మేడిగడ్డ అవినీతి అడ్డా...

## కాళేశ్వరం ప్రారంభించినప్పటి నుంచి అనుమానాలు

## ఇప్పటి వరకూ కేసీఆర్ స్పందించలేదు

## కాళేశ్వరం కంటే ప్రాణహితే ఉత్తమమైనది

## ప్రాజెక్టు వ్యయాన్ని రూ.80 వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు

## మేడిగడ్డ కుంగడమే కాదు.. అన్నారం బ్యారేజీ కూడా డ్యామేజీ

## ఇంకా సుందిళ్లను పరిశీలించాల్సి ఉంది

## ప్రాణహిత ప్రాజెక్టును చేపడతాం

## కాళేశ్వరంపై త్వరలో న్యాయ విచారణకు ఆదేశిస్తాం

## మేం లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు ఈఎన్సీ లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇవ్వాలి"

**మేడిగడ్డ, అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డ కుంగడం బాధాకరమని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన మంత్రుల బృందం వాపోయింది. మేడిగడ్డ కుట్రకోణం కచ్చితంగా బయటపెడతామని మంత్రుల బృందం తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదుగురు మంత్రుల బృందం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించింది. విహంగ వీక్షణం ద్వారా ఆనకట్టను మంత్రుల బృందం పరిశీలించారు. మంత్రులతోపాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ కూడా ఉన్నారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రులకు నీటిపారుదల శాఖ అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.



### కాళేశ్వరం కంటే ప్రాణహితే ఉత్తమం:ఉత్తమ్

"కాళేశ్వరం ప్రారంభించినప్పటి నుంచి అనుమానాలు ఉన్నాయి. మేడిగడ్డ కుంగినప్పటి నుంచి ఇప్పటి వరకూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించలేదు. దీనిపై న్యాయవిచారణ జరుపుతామని శాసనసభలోనే ప్రకటించాం. కాళేశ్వరం కంటే ప్రాణహితే ఉత్తమమైనది. మహారాష్ట్రలో కొంత ముంపుతో ప్రాణహిత పూర్తి అయ్యేది. ప్రాజెక్టు వ్యయాన్ని రూ.80 వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు. మేడిగడ్డ కుంగడమే కాదు.. అన్నారం బ్యారేజీ కూడా డ్యామేజీ అయ్యింది. ఇంకా సుందిళ్లను పరిశీలించాల్సి ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మేం చెబుతూ వచ్చిన విషయాలు నిజమయ్యాయి. ఆనకట్టలు ప్రస్తుతానికి ఖాళీగా ఉన్నాయి. జాతీయ హోదా అడిగామని గత ప్రభుత్వం చెప్పింది. కానీ, తెలంగాణ నుంచి అధికారికంగా ఎలాంటి అభ్యర్థన రాలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. జాతీయ హోదా విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ తెలంగాణకు అన్యాయం చేశాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే జాతీయ హోదా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధానిని కలిసి అడిగారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కోసం కొట్లాడతాం. ప్రాణహిత ప్రాజెక్టును చేపడతాం. కాళేశ్వరంపై త్వరలో న్యాయ విచారణకు ఆదేశిస్తాం. ప్రాజెక్టుల రీడిజైనింగ్‌లో రాజకీయ, ఇతర కోణాలు ఎక్కువగా ఉన్నాయి. మేం లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు ఈఎన్సీ లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇవ్వాలి" అని మంత్రి ఆదేశించారు.

### కరకట్టలు నిర్మించి ముంపు సమస్య నివారించాలి: శ్రీధర్ బాబు

"కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను ప్రజలకు వివరించాలన్నదే మా ఉద్దేశం. ప్రజల సంపద సరైన విధంగా ఖర్చు చేశారా? లేదా? అన్నది చూడాలి. ఇంజినీర్లు, అధికారులపై మాకు వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదు. 2008లో చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పక్కన పెట్టింది. కాళేశ్వరం పరిధిలో ఉన్న స్థానిక రైతుల పొలాలకు పూర్తిగా సాగునీరు ఇచ్చేలా ఎత్తిపోతల పథకాలు నిర్మించాలి. జలాశయాల్లో నీరు నిల్వ చేసినపుడు ముంపు సమస్య ఉంటుంది. కరకట్టలు నిర్మించి ముంపు సమస్య నివారించాలి. అవసరమైన చోట భూసేకరణ చేసి రైతులకు సహాయ, పునరావాసం కల్పించాలి" అని తెలిపారు.

# ఘోర ప్రమాదం..ఆయిల్ ట్యాంకర్ పేలి 40 మంది మృతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లైబీరియాలోని టయోటాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 40 మంది మృతి చెందారు. ప్రమాదంలో మరో 83 మందికి గాయాలయ్యాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టయోటాలో ఆయిల్ ట్యాంకర్ బోల్తాపడింది. ట్యాంకర్ నుంచి కారిపోతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి స్థానికులు ఎగబడ్డారు. ఈ క్రమంలోనే భారీ స్థాయిలో పేలుడు సంభవించింది. పెద్ద ఎత్తున ఎగిసిపడిన మంటల్లో చిక్కుకుని 40 మంది మృతి చెందారు. 83 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయిల్ ట్యాంకర్ బోల్తాపడటానికి గల కారణాలు స్పష్టంగా తెలియదు. ఈ ప్రమాదంపై లైబీరియా అధ్యక్షుడు జార్జ్ వీహ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. విషాదం చిత్రాలు తీవ్రంగా కలవరపెడుతున్నాయని ఆయన కార్యాలయం తెలిపింది. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

## రోడ్డెక్కనున్న 80 కొత్త బస్సులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కృషి చేస్తున్నది. ఎప్పటికప్పుడు రవాణారంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ.. వినూత్న పద్ధతుల్లో ప్రయాణికులకు చేరువవుతున్నది. ఈ క్రమంలోనే ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.400 కోట్ల వ్యయంతో 1,050 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది.ఇందులో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, మరో 56 ఏసీ రాజధాని బస్సులను కొనుగోలు చేయనున్నది. వీటికి తోడు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను హైదరాబాద్ సిటీలో 540, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 500 బస్సులను అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపడుతున్నది. కొత్త బస్సులన్నీ విడుతలవారీగా వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు రూపొందించింది.ప్రస్తుతం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం నేపథ్యంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ఈ క్రమంలో అత్యాధునిక హంగులతో 80 కొత్త బస్సులు శనివారం రోడ్డెక్కించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్ కమ్ సీటర్ (నాన్ ఏసీ) బస్సులున్నాయి. ఆయా బస్సులను హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించనున్నారు.

# జనవరి 22న అద్వానీని అయోధ్యకు తీసుకురండి..

## యోగిని కోరిన బీజేపీ మాజీ ఎంపీ

**లక్నో, అక్షిత ప్రతినిధి :**

రామజన్మభూమి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బీజేపీ సీనియర్ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ వచ్చే ఏడాది జనవరిలో జరిగే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరుకావడం లేదని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపిన విషయం తెలిసిందే. కానీ వీహెచ్‌పీ మాత్రం ఆ ఇద్దరిని ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీని జనవరి 22న అయోధ్యకు తీసుకురావాలని బీజేపీ మాజీ ఎంపీ, రామ్ టెంపుల్ మూవ్‌మెంట్ సీర్ రామ్ విలాస్ వేదాంతి ఆదేశించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను రామ్ విలాస్ కోరారు. ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి వయసు దృష్ట్యా వారిని రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం లేదని డిసెంబర్ 18న రామ్ టెంపుల్ ట్రస్ట్ తెలిపిన సంగతి తెలిసిందే. రామమందిరం ప్రారంభోత్సవానికి అద్వానీ తన కళ్లతో చూడాల్సిందేని, ఇది దేశం కోరిక మాత్రమే కాదు.. ప్రపంచంలోని ప్రతి హిందువు కోరిక అని వేదాంతి చెప్పారు. ఎందుకంటే రామ్ టెంపుల్ మూవ్‌మెంట్‌లో అద్వానీ పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ మనుగడకు, ఈ స్థాయికి చేరుకోవడానికి అటల్ బిహారీ వాజపేయి, ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి ఎంతో కృషి చేశారని వేదాంతి స్పష్టం చేశారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

## సిఐటీయు నాయకుడు ఎస్ కే యాకూబ్.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీసులో సూపర్ ఎంటర్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో సిఐటియు నాయకులు ఎస్ కే యాకూబ్, వట్టెపు సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని వారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్డుకు7 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక బడ్జెట్ ఇచ్చి కనీస వేతనం 18000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు వంట షెడ్లు కాటన్ డ్రస్సులు ఆరు నెలల నుంచి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు వెంటనే వారి ఎకౌంట్లో జీతాలు జమ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ లలితమ్మ పద్మ లక్ష్మి వెంకటమ్మ సీతమ్మ నాగమ్మ నాగమణి తదిరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా విరాహత్ అలీ







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు కే.విరాహత్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విరాహత్ అలీ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, యూనియన్ సభ్యుల మద్దతుతో శుక్రవారం నాడు రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేషు, సహాయ ఎన్నికల అధికారి మల్లయ్యలకు నామినేషన్ సమర్పించారు. అయితే నామినేషన్లకు డిసెంబర్ 29 చివరి రోజు కావడం, ఒకే ఒక నామినేషన్ అందడంతో విరాహత్ అలీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఆం.ప్ర.ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎంఏ మాజీద్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాంనారాయణ, దొంతు రమేష్, రాష్ట్ర కార్యదర్శులు ఫైసల్ అహ్మద్, గుడిపల్లి శ్రీనివాస్, గాడిపల్లి మధుగౌడ్ లతో పాటు 32 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

### అవిశ్రాంతంగా పోరాడుతా

వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం అవిశ్రాంతంగా పోరాడుతానని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన విరాహత్ అలీ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాతా, తనపై ఎంతో విశ్వాసంతో టీయూడబ్ల్యూజే సంఘానికి రెండు పర్యాయాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్న జర్నలిస్టుల రుణం తీర్చుకునేందుకు ఎలాంటి త్యాగానికైనా వెనకాడకుండా, అహర్నిశలు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తానని విరాహత్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాల సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి. సి రోడ్ల , అంతర్గత మురికి కాల్వ నిర్మాణం పనులకు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను పకడ్బందీగా అమలు చేస్తుందని అయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ , సర్పంచ్ అప్పం లక్ష్మీ నరసయ్య, ఎంపీటీసీ బడుగు రమేష్, టిడిపి రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, తాసిల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 8712685257 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# దళారీల మాటలను నమ్మద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజా పాలన కేంద్రాల పరిశీలనలో భాగంగా మున్సిపల్ స్టేడియం, దేశాయి పేట లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తుతో పాటు ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ అర్హులైన వ్యక్తులు ఎవరైనా ఈ పథకాలకి దరఖాస్తు చేసుకోవచ్చని. ప్రజలు ఎవరు దళారీల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడుగుతున్నట్లుగా మీ దృష్టికి వస్తే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 8712685257 నంబర్ కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కేంద్రాలను పరిశీలించిన వారిలో వరంగల్ ఏసిపి బోనాల కిషన్ స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యాప్తంగా మరింతగా పోగుపడిన సంపన్నుల సంపద

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచ వ్యాప్తంగా 2640మంది సంపన్నుల(గత సంవత్సరం ఈ సంఖ్య2668గా ఉంది) 10అంకెల ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక పట్టికను తయారు చేసింది. ఈ పట్టిక ప్రకారం ప్రపంచంలోని శత సహస్ర కోటీశ్వరుల సంపద 12.2ట్రిల్లియన్ డాలర్లు (1బిల్లియన్ అంటే 100కోట్ల డాలర్లు. 1బిల్లియన్ డాలర్లు 8300 కోట్ల రూపాయలకు సమానం. 1ట్రిల్లియన్ అంటే 1000 బిల్లియన్లు. అంటే 1 ట్రిల్లియన్ 83లక్షల కోట్ల రూపాయలకు సమానం). ఇది గత సంవత్సరంలోని 12.7ట్రిల్లియన్ కంటే 500బిల్లియన్ తక్కువ. ఈ పట్టికలోని ఎలన్ మస్క్ తో సహా సగం మంది ఆస్తులు తగ్గాయి. ఎలన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేశాక తెస్లా షేర్ విలువ పడిపోవటంతో మొదటి స్థానం నుంచి రెండవ స్థానానికి దిగ జారాడు. ఎలన్ మస్క్ స్థానాన్ని విలాస వస్తువులను తయారు చేసే ఎల్ వి ఎమ్ హెచ్ కంపెనీ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఆక్రమించి మొట్టమొదటిసారిగా ప్రపంచంలో ఒక ఫ్రెంచ్ పౌరుడు అత్యంత సంపన్నుడుగా నిలిచాడు(అయితే ప్రస్తుతం ఈయన రెండవ అత్యంత సంపన్నుడు అవటానకి కారణం ఎలన్ మస్క్ తిరిగి పుంజు కోవటమే). అనూహ్యంగా నవంబర్‌లో ఎలన్ మస్క్‌కు చెందిన తెస్లా షేర్ విలువ 17శాతం పెరిగి 28బిల్లియన్ల సంపద చేరటంతో మస్క్ సంపద 245బిల్లియన్లకు చేరింది. అలా ఆయన తిరిగి ప్రపంచంలో అత్యంత సంపన్నుడిగా నిలిచాడు. శత సహస్ర కోటీశ్వరుల సంఖ్య అత్యధికంగావున్న దేశాలలో 735మందితో అమెరికా అగ్రభాగాన ఉంది. వీరి సమిష్టి సంపద విలువ 4.5ట్రిల్లియన్ డాలర్లు. హాంగ్ కాంగ్, మకావుతో కలిపి చైనా 562మందితో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. వీరి సమిష్టి సంపద విలువ 2ట్రిల్లియన్ డాలర్లు. శత సహస్ర కోటీశ్వరుల సంఖ్యలో 169మందితో భారతదేశం మూడవ స్థానాన్ని ఆక్రమించింది. వీరి సమిష్టి సంపద 675బిల్లియన్ డాలర్లు. జీవన వ్యయ సంక్షోభం కారణంగా కోట్లాది మందికి కనీస అవసరాలు కూడా తీరటం కష్టమైన స్థితిలో ప్రపంచ వ్యాప్తంగా సంపన్నుల సంపద గుట్ట లుగా పోగుపడుతోంది. 2023లో ప్రపంచం లోని 50మంది అత్యంత సంపన్నులలో 12మందిది తప్ప అందరి సంపదా పెరిగింది. అత్యున్నత స్థాయిలోని 500మంది సంపన్నులలో 77శాతం మంది సంపద పెరిగింది. వీరిలో కొందరి సంపద ఊహాతీతంగా పెరిగింది. అలెన్ మస్క్ సంపద 816బిల్లియన్ డాలర్లకు పెరిగింది. ఇది అంగోలా స్థూల జాతీయో త్పత్తి కంటే ఎక్కువ. అందరికంటే ఫేస్ బుక్ స్థాపకుడైన మార్క్ జూకర్ బర్గ్ సంపంద 184శాతం పెరిగింది. 45బిల్లియన్లు ఉన్న ఆయన సంపద 128బిల్లియన్ డాలర్లకు పెరిగింది. ఆయన స్థాపిం చిన మెటా(గతంలో ఫేస్ బుక్) కంపెనీ సంపద గత సంవత్సరం కంటే 172శాతం పెరిగింది. జూకర్ బర్గ్ సంపద కంటే వేగంగా ఇండోనేషియా కార్పొరేట్ పెట్టుబడిదారు ప్రజోగో పన్గేస్తు సంపద 7రెట్లు పెరిగింది. అత్యున్నత స్థాయిలోని 15మందిలో 15వ అత్యంత సంపన్నుడిగావున్న గౌతమ్ అదానీ సంపద 35శాతం తగ్గి 53బిల్లియన్లుగా ఉంది. తాజాగా అదానీ ర్యాంకు 23వ స్థానానికి పడిపోయింది. భారతదేశంలో అత్యంత సంపన్నుడైన ముకేష్ అంబానీ మాత్రమే టాప్ 10మంది అత్యున్నత స్థాయి సంపన్నుల జాబితాలో తన స్థానాన్ని నిలబెట్టు కున్నాడు. 82బిల్లియన్ డాలర్ల సంపదతో అంబానీ ప్రపంచంలో 9వ అత్యున్నత సంపన్నుడిగా ఉన్నాడు.

# జనగామ జిల్లాలో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాల పరిశీలన





## మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రత్యేక పాలన ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజా పాలన, ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమల నిర్వహణ తీసుకుంటున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ప్రధాన కార్యదర్శి,కమిషనర్ మహిళ శిశు సంక్షేమ శాఖ, ప్రజాపాలన ప్రత్యేక అధికారిని వాకాటి కరుణ, శుక్రవారం నాడు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్ కుమార్ లతో కలిసి రఘునాథపల్లి మండలం, గోవర్ధనగిరి, స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు,దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులతో అందుతున్న సేవల గురించి ఎందుకోసం దరఖాస్తు చేసుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులకు కావలసిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని ఆమెకు వివరించారు,ప్రజా పాలన దరఖాస్తుల సమర్పణ, ఏదైనా సందేహాలు, సలహాలు, సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామని ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని నెంబర్. 8716293880 లో సంప్రదించాలన్నారు,ఈ కార్యక్రమంలో డిసిపి సీతారాం, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీపీవో వినోద్ కుమార్, స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత ప్రజాపాలన ప్రత్యేక అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లి..జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి





**అక్షిత ప్రతినిధి :**

శుక్రవారం బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మరియు జి హెచ్ ఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరియు అర్హులైన అందరికీ దరఖాస్తులను పంపిణీ చేయడం జరిగింది మరియు దరఖాస్తు కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎంసి వివో యాదగిరి, వార్డ్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు కామేష్, చిన్న యాదవ్, కౌశిక్, భార్గవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కరెంట్ కోత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ సౌకర్యం లేక పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారులిశుక్రవారం కార్యాలయం ప్రారంభం నుండి గంట క్రితం నుండి కరెంటు లేకపోవడంతో విధులు నిర్వహించే అధికారులు సైతం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ప్రజా పాలనలో భాగంగా తమ అప్లికేషన్ ఇవ్వడానికి వచ్చిన నగర ప్రజలు కరెంటు సౌకర్యం లేకపోవడంతో నిరాశతో బారులు తీరారు.

# బండ నాగారంలో ప్రజా పాలన దరఖాస్తుల కేంద్రాలను పరిశీలిస్తున్న...! అడిషనల్ కలెక్టర్ సుహాసిని...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామంలో సర్పంచ్ కవిత రాజ నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన,ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజాపాలన కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సుహాసిని ముఖ్య అతిథిగా హాజరు కాగా, వారితో స్థానిక అధికారులు, ఎంపీడీవో రఘు రామకృష్ణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, హాజరై పరిశీలించారు. అనంతరం ప్రజలందరూ ప్రభుత్వ పథకాలకు అప్లై చేసుకోవాలని, తెలిపారు. ఒకవేళ అప్లై చేసుకోని గ్రామస్తులు ఉంటే, ఆరో తారీకు వరకు గ్రామపంచాయతీలో అప్లై చేసుకోవాలి. బండ నాగారం ప్రజలకు సూచించా రు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, ఏఎన్ఎం ప్రణీత, ఆశా వర్కర్ అనిత, కారోబార్ ఏరోజు శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# సింధూ నాగరికత చిక్కుముడి వీడేనా?



ప్రాచీన భారత చరిత్ర చిక్కుముడి విప్పలేని పొడుపు కథలా చరిత్రకారులను ఊరిస్తున్నది. నిగూఢ రహస్యంగా పరస్పర విరుద్ధ కథనాలు ఇప్పటికీ వినిపిస్తుంటాయి. ఆర్యులు భారతదేశ మూలవాసులు కారనీ మ్యాక్స్ ముల్లర్ తదితర పాశ్చాత్య చరిత్రకారులు చెప్తుంటారు. మధ్య ఆసియాలోని ఖజకిస్థాన్ ప్రాంతం నుంచి క్రీస్తు పూర్వం 1600 సంవత్సరంలో ఆర్యులు మన దేశానికి వచ్చి సింధూ నాగరికతను ధ్వంసం చేశారని ముల్లర్ వ్యాఖ్యానించారు. మొఘలులు, బ్రిటిష్ వారు కూడా ఆర్యుల మాదిరిగానే వచ్చి భారతీయులకు నాగరికతను నేర్పించారని బ్రిటిష్ సామ్రాజ్యవాద చరిత్రకారులు ప్రచారం చేశారు. బాలగంగాధర్ తిలక్, శ్రీఅరవిందుడు, అంబేద్కర్ వంటి జాతీయవాదులు సింధూ నాగరికత ఆర్య దురాక్రమణ సిద్ధాంతం తప్పని చెప్పారు. మార్క్సిస్ట్ చరిత్రకారులు ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతాన్ని సమర్థించి దాన్ని వర్గ పోరాటాల చరిత్రగా కుదించివేశారు. చరిత్ర అంటే గతంలో ఏం జరిగి ఉంటుందో అని మనం ఊహించుకునేది కాదు. గతంలో వాస్తవంగా ఏం జరిగిందో వైజ్ఞానికంగా నిర్ధారించుకొన్నదే అసలైన చరిత్ర. దానికి అనవసర గొప్పలు, లేని లొసుగులు ఆపాదిస్తూ తమ సైద్ధాంతిక చత్వారాన్ని అంటగట్టడం తప్పు. ప్రముఖ ఫ్రెంచ్ రచయిత, చరిత్రకారుడు ఫ్రాన్స్వా గోటే రచించిన 'ఆన్ ఎంటైర్లీ న్యూ హిస్టరీ ఆఫ్ ఇండియా' గ్రంథంలో నూతన శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణల ఆధారంగా సింధూ నాగరికతపై స్పష్టత ఇచ్చారు. పారిస్‌లో జన్మించిన ఫ్రాన్స్వా గోటే ప్రముఖ ఫ్రెంచ్ దినపత్రిక లె ఫిగారో దక్షిణ ఆసియా విలేకరిగా పని చేశారు.

బ్రిటిష్ పురాతత్వ పరిశోధకుడు అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ 1853లో హరప్పా ప్రాంతంలో తవ్వకాలు జరిపి సింధూ నాగరికతను వెలుగులోకి తీసుకొచ్చారు. 1920లో జాన్ మార్షల్ ఈ పరిశోధనలు చేపట్టగా, తర్వాత వాటిని భారతీయ పురాతత్వ పరిశోధకులు బీబీ లాల్ తదితరులు కొనసాగించారు. ఇటీవల సింధూ నది నుంచి గుజరాత్ వరకు ఈ నాగరికతకు చెందిన నూటికి పైగా పురాతన కట్టడాలు, అవశేషాలను కనుగొన్నారు. అమెరికన్ ఆర్కియాలజిస్టు గ్రెగొరీ ఎల్ పాసెల్ సుమారు 2,600 పురాతన హరప్పా ఆవాసాలను, పురాతన నగరాలు, పట్టణాలు, ఆరాధన, వాణిజ్య వస్తువులను వెలికితీశారు. సింధూ నాగరికత పది లక్షల కిలోమీటర్ల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వ్యాపించి ఉండేదని ఒక అంచనా. ఈ నాగరికత విస్తీర్ణం ప్రాచీన మెసొపొటేమియన్, ఈజిప్టు నాగరికత మొత్తం విస్తీర్ణం కంటే ఎక్కువ. ఫ్రెంచ్ ఆర్కియాలజిస్టు జీన్ ఫ్రాన్స్వా జారిజ్ క్రీస్తు పూర్వం 7,000 కాలానికి చెందిన హరప్పా ఆవాసాలను కనుగొన్నారు. ఈ నాగరికత ప్రదేశ విస్తృతిని దృష్టిలో ఉంచుకొని దీనిని సింధూ సరస్వతి నాగరికతగా పిలవడం సమంజసమని సింధూ నాగరికతపై నిపుణుడైన ప్రముఖ పాకిస్థాన్ ఆర్కియాలజిస్టు ప్రొఫెసర్ అహ్మద్ హసన్ డానీ అభిప్రాయపడ్డారు. ప్రాచీన కాలంలో సరస్వతి, సింధూ నదులు సుమారు 300 కిలోమీటర్ల పొడవున ప్రవహించేవి. సింధూ నాగరికత ప్రస్తుత హర్యానా, రాజస్థాన్ వరకు విస్తరించి ఉన్నది. వేదాలు, ఇతిహాసాలలో సైతం సరస్వతి నది ప్రస్తావన ఉన్నది. నదీ ప్రవాహ గతిని మార్చుకున్న వైనాన్ని వాటిలో వివరించారు. ఆధునిక ఉపగ్రహ చిత్రాలు సైతం సరస్వతి నది పుట్టుక, అంతరించిన విధానాన్ని రుజువు చేశాయని ఫ్రాన్స్వా గోటే అంటారు. సింధూ సరస్వతి నాగరికతలోని పశుపతి (శివుని) ముద్రికలు, మాతృమూర్తులు, యోని పూజలు, స్వస్తిక, యోగాసనాల ముద్రలు, అగ్నిగుండాల అవశేషాలు పరిశీలిస్తే ఇప్పటికీ మనదేశంలో అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న హిందూ పూజా విధానాలు గుర్తుకువస్తాయి. ఆనాటి గాజులు ధరించే విధానం, సింధూరం దిద్దుకునే పద్ధతి, చేతులు జోడించి నమస్కరించే విధానం, చదరంగం, వైకుంఠపాళి వంటి ఆటలు ఈ నాటికీ మన దేశంలో ప్రాచుర్యంలో ఉన్నాయి. హరప్పా, మొహెంజొదారో వాసుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రస్తుతం హిందువులు పాటించే సంప్రదాయాల కంటే భిన్నమైనవని చెప్పలేమని మొహెంజొదారో ఆర్కియాలజీ నిపుణుడు మార్షల్ వ్యాఖ్యానించారు. వేదాలు, ఇతిహాసాలలో ఆర్యుల ఆక్రమణల ప్రస్తావన లేదు. ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతం మిథ్య అంటూ అమెరికన్ ఆర్కియాలజీ నిపుణుడు జార్జ్ ఎఫ్ డేల్స్ తీర్మానించారు. మొహెంజొదారో నాగరికత అంత్యదశలో సైతం ఎక్కడా విధ్వంసం, యుద్ధా ల ఆనవాళ్లు లేవు. హరప్పా, మొహెంజొదారోల్లో విస్తృతమైన తవ్వకాలు జరిపినప్పటికీ ఎక్కడా సైనికులు, యుద్ధ సంబంధిత ఆనవాళ్లు కనిపించలేదు. అందువల్ల ఈ ప్రాంతాల్లో ఆర్యులు దురాక్రమణ చేసి వారి నాగరికతను ధ్వంసం చేశారని చెప్పడానికి రవ్వంత రుజువులు లేవని డేల్స్ స్పష్టం చేశారు. ఫ్రెంచ్ ఆర్కియాలజిస్ట్ జీన్ మారీ కసల్ ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతాన్ని ఖండించారు. ప్రత్యేక ఆర్య జాతి ఉందని చెప్పడానికి తార్కాణాలు లేవని ఆయన చెప్పారు. హరప్పాలో లభించే వస్తువులు, ఆయుధాలకు భిన్నమైనవి ఎక్కడా లభించలేదని స్పష్టం చేశారు. మొహెంజొదారో తవ్వకాలలో లభించిన అస్థికలపై ప్రముఖ మానవ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్ఆర్ వాలింబ్ జరిపిన జన్యు పరిశోధనల్లో ఆర్య, సింధూ నాగరికుల మధ్య ఎలాంటి జన్యుపరమైన తేడాలు లేవని తేలింది. అలనాటి హరప్పా వాసులు, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న ప్రజల జన్యు వారసత్వం అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నదని స్పష్టమైంది.

## హైదరాబాద్‌లో పెరిగిన ఇండ్ల ధరలు


### గతేడాదితో పోల్చితే చదరపు గజానికి 24 శాతం వృద్ధి

**హైదరాబాద్ సిటీబ్యూరో,**


హైదరాబాద్‌లో ఇండ్ల ధరలు అంతకంతకు పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి గజానికి 24 శాతం మేర పెరిగాయని ప్రముఖ రియల్టీ అధ్యయన సంస్థ అనరాక్ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ స్థితిగతులు, ఇండ్ల ధరలను ప్రామాణికంగా తీసుకొని నివేదికను రూపొందించింది. గతేడాది హైదరాబాద్‌లో 47,485 యూనిట్లు అమ్ముడవగా, ఈ ఏడాది మొత్తం 61,715 యూనిట్లు అమ్ముడైనట్లు తెలిపింది. గతేడాదితో పోలిస్తే 30 శాతం వృద్ధి నమోదైందని అనరాక్ పేర్కొంది. ప్రస్తుత నివేదికల ప్రకారం రియాల్టీ ట్రెండ్‌ను పరిశీలిస్తే వచ్చే ఏడాదిలోనూ ఇండ్ల ధరలు 8-10 శాతం పెరిగే అవకాశం ఉన్నదని పేర్కొంది.

### ఢిల్లీ కంటే హైదరాబాద్‌లోనే ఎక్కువ..

ఖరీదైన గృహాల క్రయవిక్రయాల్లో దేశ రాజధాని ఢిల్లీ కంటే హైదరాబాద్ ముందు వరుసలో నిలిచింది. ఖరీదైన రెసిడెన్షియల్ మార్కెట్‌లో ముంబై అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో హైదరాబాద్, మూడో స్థానంలో ఢిల్లీ నిలిచాయని నైట్ ఫ్రాంక్ నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం 11 శాతం మేర ఇండ్ల ధరలు పెరిగినట్లుగా తెలిపింది. అయితే 30 శాతం మేర ఉన్న చౌకధర ఇండ్ల కొనుగోలు స్థిరంగానే ఉండగా, అత్యంత విలాసవంతమైన ఇండ్లకు మాత్రం హైదరాబాద్‌లో గణనీయంగా డిమాండ్ పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు.



# నిను వీడని పీడను నేనే!



**గోడ మీద క్యాలెండర్లు మారుతున్నాయి. కానీ 'నిను వీడని పీడను నేనే' అంటూ కరోనా మనతో దోబూచులాడుతూనే ఉన్నది. కొత్తకొత్త అవతారాలెత్తుతూ వెంటాడుతూనే ఉన్నది. వైరస్ కరాళ నృత్యానికి ఇంకా తెరపడలేదనేది కఠోర వాస్తవం. 2019 డిసెంబర్‌లో చైనాలోని వూహాన్‌లో ఇన్‌ఫ్లూయంజా వ్యాపించింది. ఆ నగరంలోనే వైరస్ పరిశోధన కేంద్రం ఉండటంతో చైనా కావాలని విడుదల చేసిందనో, పొరపాటున బయటకు పాకిందనో.. ఇలా ఏవేవో కుట్ర సిద్ధాంతాలు అప్పట్లో ప్రచారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. 'కరోనా వైరస్ డిసీజ్ 2019'కు హ్రస్వరూపమే కొవిడ్-19. సార్స్ కొవ్-2 వైరస్ దీనికి కారణం. 2020 మార్చి 11న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) దీనిని మహమ్మారిగా ప్రకటించింది.**

ఆ సంగతి అలా ఉంచితే ఇప్పుడు మనం 2023 డిసెంబర్‌లో ఉన్నాం. మూడునాలుగు రోజుల్లో 2024లోకి అడుగుపెట్టబోతున్నాం. కరోనా మాత్రం మన నెత్తి మీద వేలాడుతూనే ఉన్నది. ఎన్నెన్ని దేశాలకు పాకింది కరోనా.. ఎన్నెన్ని ప్రాణాలను బలిగొన్నది? డెల్టా, ఒమిక్రాన్.. ఇలా వేరియంట్ల పేర్లు మారుతున్నాయి. కానీ, కథ ఒకటే. ఈ కథ కంచికి ఎప్పుడు చేరుతుందో తెలియదు. ఇదొక భయానక ధారావాహికలా సాగుతూనే ఉన్నది. మధ్యమధ్యలో ధార తెగుతున్నది. కొంతకాలం విరామం. ఊపిరి పీల్చుకునేలోపే విజృంభణ. కరోనా మళ్లీమళ్లీ రంగులు మారుతూ మన ముందుకు వస్తూనే ఉన్నది. తాజాగా జేఎన్-1 ఎపిసోడ్ నడుస్తున్నది. అప్పుడెప్పుడో వందేండ్ల క్రితం 1918-1920 మధ్యకాలంలో 'స్పానిష్ ఫ్లూ' అనే మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అప్పటికి ఇప్పుడున్నన్ని ప్రయాణ సాధనాలు లేవు. ఆధునిక చికిత్సలూ అందుబాటులోకి రాలేదు. రవాణా మార్గాలు, వ్యాపార, వాణిజ్య సంబంధాలు విస్తరించిన కొన్నిదేశాలకే పరిమితమైంది. 1.7 కోట్ల నుంచి 10 కోట్ల మంది వరకు దీనికి బలయ్యారు. ఆ తర్వాత వైరస్ చల్లబడటంతో కథ ముగిసింది. కానీ కరోనా అంతకంటే తీవ్రంగా విరుచుకుపడింది. దాదాపు భూమ్మీద ఉన్న అన్ని దేశాలకూ పాకింది. డబ్ల్యూహెచ్‌వో లెక్కల ప్రకారం ఇప్పటివరకు సుమారు 77 కోట్ల మంది కరోనా బారిన పడితే, అందులో సుమారు 70 లక్షల మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలి దశాబ్దాల్లో జడిపించిన మహమ్మారులు బర్డ్ ఫ్లూ', స్వైన్ ఫ్లూ' వంటివి కరోనాకు అక్కాచెల్లెళ్ల వంటివే. స్థాయిలో మాత్రం దరిదాపుల్లోకి రావు. అప్పుడప్పుడు కొత్తవైరస్‌లు పుట్టుకురావడం, కొన్నేండ్లు మానవాళిని పీడించి తెరమరుగు కావడం చరిత్రలో జరిగేదే. తాజాగా గత వారం రోజుల్లో దేశంలోని పలురాష్ట్రాల్లో కరోనా కేసులు క్రమంగా పెరుగుతూ నాలుగువేలు దాటాయి. స్వల్ప సంఖ్యలోనే అయినా మరణాలు సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. కరోనా టీకా పరిశోధనలో, తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిన మన హైదరాబాద్ మహానగరంలోనూ కొత్త కేసులు నమోదవుతున్నాయి. వీటిలో అత్యధికం ఒమిక్రాన్ రకాలే. అయితే ప్రస్తుతం వ్యాపిస్తున్న జేఎన్-1 వైరస్‌కు కొత్త టీకా అవసరం లేదని, ఇదివరకు టీకా తీసుకున్న వారు మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. పైగా ఇది అంతగా ప్రాణాంతకం కాదని వైద్యనిపుణులు అంటున్నారు. ఇది కొంత ఊరట కలిగించే విషయం. అయినా అలసత్వం ఏమాత్రం పనికిరాదు. నిన్నటిదాకా జరిగిన ఘోరకలిని మరచిపోకూడదు.

## మురిపించిన మ్యూచువల్ ఫండ్స్

### ఈ ఏడాది రూ.9 లక్షల కోట్లు పెరిగిన ఆస్తులు

### నవంబర్ ఆఖరుకల్లా రూ.49 లక్షల కోట్లుగా ఏయూఎం

**న్యూఢిల్లీ,**

దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఈ ఏడాది మెప్పించింది. 2022లో నిరాశపర్చిన పరిశ్రమ.. 2023లో తిరిగి పుంజుకున్నది. ఈక్విటీలు, గోల్డ్, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఈల్డ్స్ అంటూ అన్నింటా పెట్టిన పెట్టుబడులు గణనీయంగా ఎగిశాయి. ఈ క్రమంలోనే మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) ఈ ఒక్క ఏడాదే (జనవరి నుంచి నవంబర్ వరకు) ఏకంగా రూ.9 లక్షల కోట్లు (23 శాతం) పెరగడం గమనార్హం. గత ఏడాది మొత్తంగా పెరిగింది రూ.2.5 లక్షల కోట్లే (7 శాతం). కాగా, 2022 ఆఖరుకల్లా మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.40 లక్షల కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది నవంబర్ చివరి నాటికి రూ.49 లక్షల కోట్లకు చేరింది. ఇది ఆల్‌టైమ్ హై కావడం విశేషం. 2021లో సుమారు 22 శాతం వృద్ధితో రూ.7 లక్షల కోట్ల ఆస్తులు పెరిగాయి. దీంతో గడిచిన మూడేండ్లలో మ్యూచువల్ ఫండ్స్ ఆధ్వర్యంలోని ఆస్తులు రూ.18 లక్షల కోట్లు ఎగబాకినైట్టెంది. ఇదిలావుంటే వచ్చే నెల తొలి వారంలో ఈ నెల ఆస్తుల వివరాలూ రానున్నాయి. దీంతో ఎంఎఫ్ ఏయూఎం రూ.50 లక్షల కోట్ల మార్కును దాటవచ్చున్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

**మార్కెట్ ర్యాలీతో..**

భారతీయ స్టాక్ మార్కెట్లు ఈ ఏడాది రికార్డు లాభాల్లో పరుగులు పెట్టాయి. మునుపెన్నడూ లేనివిధంగా అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్



(ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలు చారిత్రక స్థాయిల్లో కదలాడుతున్న విషయం తెలిసిందే. ఇందుకు తగ్గట్టుగానే ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన ఎంఎఫ్ అసెట్స్ కూడా పెరుగుతూపోయాయి. మదుపరులకు బీఎస్ఈ లార్జ్‌క్యాప్ 19 శాతం, మిడ్‌క్యాప్ 45 శాతం, స్మాల్‌క్యాప్ 47 శాతం చొప్పున రిటర్న్స్ ఇచ్చాయి. కాగా, స్థిరంగా ఉన్న వడ్డీరేట్లు, జోరుగా సాగుతున్న దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణ సైతం కలిసొచ్చాయని ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. సమీప భవిష్యత్తులోనూ ఇదే జోష్ ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం విశేషం.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా శక్రవారం మండలంలోని వెళ్ళంకి గ్రామంలో నిర్వహించారు. అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గారి జలంధర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దలు, దొమ్మాటి లింగారెడ్డి, నకరికంటి స్వప్న రవీందర్ సైదులు గంజి నరసింహ గంజి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కాజ్ వేకొత్తది నిర్మిస్తా

### కాజ్ వేను పరిశీలించి నూతన వంతెన నిర్మిస్తానన్న బిఎల్ఆర్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన హై లెవల్ కాజ్ వే నాణ్యత లోపంతో కృంగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో, గ్రామస్థులు పిర్యాదు మేరకు కాజ్ వే నిర్మాణాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై లెవల్ కాజ్ వే నిర్మాణ లోపం, నాణ్యత లోపం గురించి గతంలో గ్రామస్థులు పలుమార్లు తెలిపారన్నారు. అధికారంలోకి రాగానే దానిపై చర్యలు తీసుకొని సమస్యని పరిష్కారం చేస్తామని తెలియజేయడంతో పరిశీలించారు. కాజ్ వేలకి ఆనుకొని ఉన్న ఎంతోమంది రైతుల వ్యవసాయ భూములు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిషేధించేందుకు ఏకగ్రీవ తీర్మానం

**నాంపల్లి, అక్షత న్యూస్:**



మండలంలోని కేతేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను నిషేధించుటకు ఏకగ్రీవ తీర్మానం నిర్వహించారు. శుక్రవారం మెల్లవాయి ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరే యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి నాంపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ బి లచ్చిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**గోవిందరావుపేట అక్షిత ప్రతినిధి**

ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న పాఠశాలలో సైన్స్ ల్యాబ్, టాయిలెట్ బ్లాక్‌లు కాంపౌండ్ వాల్ మరమ్మతు పనుల స్థితిగతులపై వార్డెన్‌ను ఆరా తీయగా, పనులు పురోగతిలో ఉన్నాయని వార్డెన్ తెలిపారు అన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిని ఫోన్‌లో ఆదేశించారు.మొత్తం గ్రేడెడ్ వర్కర్లు కంటింజెంట్ వర్కర్ల లభ్యత డ్యూటీ సమయంలో పాఠశాలలో వారి ఉనికిని డిప్యూటీ వార్డెన్‌తో అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు రుచికరమైన వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని కుక్‌లను ఆదేశించారు పాఠశాల ఆవరణను చక్కగా పరిశుభ్రంగా నిర్వహించాలని కార్మికులను ఆదేశించారు.వంటగదిలో వండిన ఆహారాన్ని పరిశీలించి, మార్గదర్శకాల ప్రకారం మెనూని అనుసరిస్తున్నారా, విద్యార్థులకు సరిపడా ఆహారం అందిస్తున్నారా, జిసిసి



సామాగ్రి, సంస్థ పెట్టిన ఇండెంట్ ప్రకారం సరఫరా చేస్తున్నారా అని డిప్యూటీ వార్డెన్‌తో అడిగి తెలుసుకున్నారు మరియు విద్యార్థులకు తగినంత నాణ్యత పరిమాణంలో ఆహారాన్ని అందించాలని క్రమం తప్పకుండా స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, మిషన్ భగీరథ నీటి సరఫరాపై వార్డెన్‌ను అడిగి తెలుసుకుని ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను సక్రమంగా నిర్వహించాలని వార్డెన్‌ను ఆదేశించారు.విద్యార్థులతో సంభాషించి, యూనిఫాంలు, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, స్వెటర్లు మొదలైన వాటి సరఫరాపై ఆరా తీశారు మరియు ఫుడ్ కమిటీ సభ్యులతో విద్యార్థులు ఇంటరాక్ట్ అయ్యారు విద్యార్థులకు వడ్డించే ముందు వండిన ఆహారాన్ని తనిఖీ చేస్తున్నారా రిజిస్టర్ నిర్వహించడం, సిలబస్‌ను పూర్తి చేయడం, పరీక్షల నిర్వహణ వంటివి విద్యార్థుల పనితీరు మొదలైనవి అడిగి తెలుసుకున్నారు గతసారి అందించిన విధంగానే ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించాలని విద్యార్థులు ప్రాజెక్ట్ ఆఫీసర్ అభ్యర్థించారు, ప్రాజెక్ట్ ఆఫీసర్ విద్యార్థులకు జనవరి 2024 1వ వారంలో సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## లక్ష్యముంటే సాధించవచ్చని వృద్ధాప్యంలో డాక్టరేట్.. విశ్రాంత అధ్యాపకుడు ఇస్మాయిల్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వృద్ధాప్యంలో కూడ డాక్టరేట్ పట్టా పొందిన మిర్యాలగూడ పట్టణం విశ్రాంత అధ్యాపకుడు. ఈ నెల 28న హైదరాబాద్ లో జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 25 స్నాతకోత్సవంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన విశ్రాంత జూనియర్ లెక్చరర్ మొహమ్మద్ ఇస్మాయిల్ హిందీ సాహిత్యంలో ముస్లిం జీవన్ అనే అంశంపై హిందీ విభాగంలో విశ్వవిద్యాలయం హిందీ విభాగ అధిపతి షకీలా ఖానం పర్యవేక్షణలో పరిశోధన వ్యాసం మూడేళ్లు కష్ట పడి సమర్పించారు. గత జూన్ 23న ఆ వ్యాసానికి డాక్టరేట్ అవార్డు ప్రకటించారు. డాక్టరేట్ పట్టాను విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. సీతారామారావు అధ్యక్షతన స్నాతకోత్సవంలో యుజిసి చైర్మన్ ఎం. జగ్దీష్ కుమార్ తో ఇస్మాయిల్ అందుకున్నారు. ఈ సందర్భంగా చదువు, పరిశోధన వ్యాసాలకు వృద్ధాప్యం, పేదరికం అడ్డు కాబోదన్నారు. లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగితే సుసాధ్యమన్నారు.

## నేడు మేడారం కు ఎమ్మెల్సీ కవిత రాక



**ములుగు/తాడ్వాయి అక్షిత ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు మేడారం సమ్మక్క సార్లమ్మలను దర్శించుకోనున్నట్లు సమాచారం.అనంతరం వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈకార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మిర్యాలగూడ మండలంలో ప్రజా పాలనలో1550 దరఖాస్తుల స్వీకరణ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో రెండో రోజు శుక్రవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో 1,550 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించామని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని ఉట్లపల్లి, శ్రీనివాస్ నగర్, దుబ్బ తండా, గూడూరు, తక్కెళ్లపడు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో వచ్చిన ప్రజలందరికీ ఫారాలు ఇచ్చామని వారంతా దరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు.



## పదేళ్లుగా కార్డులు లేవు... త్వరలోనే కొత్త రేషన్ కార్డులు

### ప్రజల నుంచి దరఖాస్తులన్ని అధికారులు స్వీకరించాలి ... బిఎల్ఆర్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తకెళ్ళపాడ్, ఉట్లపెల్లి గ్రామాల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫార్మ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండీ వచ్చే దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందన్నారు. ప్రజలు అందరూ సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా కొత్త కరోనా వైరస్ కేసులు కూడా వస్తుండడంతో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఫార్మ్ లు బయట ఎక్కడ కొనవద్దని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎవ్వరు నిరుత్సాహ పడకూడదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గత 10 సవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదని అందుకే ప్రజాపాలన దరఖాస్తుతో పాటు ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు కోసం దరఖాస్తు కూడా రాసి ఇవ్వొచ్చన్నారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతిఒక్కరి దగ్గర దరఖాస్తు ఫార్మ్ తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎఇ ఆదినారాయణ, ఆర్ డబ్లుఎస్ ఎఇ మౌనిక, అధికారులు, సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్రెడ్డి, మాజీ సర్పంచులు గుండు నరేందర్, మేడ సురేందర్రెడ్డి, నాయకులు వెంకన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పి. యాదగిరి, రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అదిరిపోయే ఫీచర్‌ను తెస్తున్న వాట్సాప్..!

## ఇక వెబ్‌వాట్సాప్ నుంచి స్టేటస్ అప్‌డేట్ చేయొచ్చు..!



ఇన్‌స్టంట్ మెస్సేజింగ్ ఫ్లాట్‌పామ్ వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీగా యూజర్లు ఉన్నారు. యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్ మోటా కంపెనీ పరిచయం చేస్తుంటుంది. ప్రస్తుతం పలువురు వాట్సాప్ స్టేటస్‌ని అప్‌డేట్ చేసుకోవడంలో కొంత ఇబ్బందులకు గురవుతున్న వారికి శుభవార్త చెప్పింది. ప్రస్తుతం కంపెనీ కొత్త ఫీచర్‌పై పని చేస్తున్నది. వాట్సాప్ వెబ్ వర్షన్ నుంచి సైతం వాట్సాప్ స్టేటస్‌ను అప్‌డేట్ చేసుకునేలా ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ప్రస్తుతం వాట్సాప్ బీటా వెర్షన్‌లో ఫీచర్‌ను టెస్టింగ్ దశలో ఉన్నది. ప్రస్తుతం కేవలం మొబైల్‌లోనే స్టేటస్‌ను అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంది. ఈ ఫీచర్ వాట్సాప్ కంపానియన్ మోడ్‌లో ఓ భాగం. ఇందులో యూజర్లు నాలుగు వేర్వేరు డివైజెస్‌లో ఒకే అకౌంట్‌ను లాగిన్ చేసుకునే వీలుంటుంది. స్టేటస్‌లో వాట్సాప్ వెబ్ నుంచి స్టేటస్‌లకు ఫొటోలు, వీడియోలు, టెక్స్ట్‌ను షేర్ చేసే అవకాశం వాట్సాప్ కల్పిస్తున్నది. ఫీచర్ సహాయంతో వెబ్ వెర్షన్ లేదంటే.. లింక్ చేయబడిన కంపానియన్ నుంచి స్టేటస్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ బీటా వెర్షన్ 2.2353.59లో కనిపించింది. ఈ విషయాన్ని %ఔాదీమ్ఖు×అటశీ% తెలిపింది. అప్‌డేట్ అందరికీ అందుబాటులోకి వస్తే ల్యాప్‌టాప్, కంప్యూటర్ల నుంచి సైతం వాట్సాప్‌ను అప్‌డేట్ చేసుకునే అవకాశం కలుగనున్నది. స్టేటస్ అప్‌డేట్ చేసిన సమయంలో కంటెంట్ మొత్తం ఎండ్–టు–ఎండ్ ప్రొటెక్ట్ చేయబడుతుందని వాబీటాఇన్ఫో పేర్కొంది. ఫీచర్ మొదట ఆండ్రాయిడ్ యూజర్లకు అందుబాటులోకి రానున్నది.

# అత్యాధునిక టెక్నాలజీతో రానున్న మెటా ఏఆర్ గ్లాసెస్



**న్యూయార్క్ :**

ఓపెన్‌ఏఐ ఇంటరాక్టివ్ ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీని ప్రవేశపెట్టిన అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్‌గా మారింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు తమ సొంత ఏఐ చాట్‌బాట్స్‌ను ప్రవేశపెట్టగా మెటా సైతం ఏఐ రేస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఏఐ అసిస్టెంట్‌తో పాటు స్మార్ట్ గ్లాసెస్ లాంఛ్ చేయనున్నట్టు ఈ ఏడాది సెప్టెంబర్‌లో మెటా ప్రకటించింది. ఇక ఈ ప్రపంచంలోనే అత్యంతాధునిక టెక్నాలజీతో ఏఆర్ గ్లాసెస్‌ను ప్రవేశపెడతామని మెటా సీటీవో ప్రకటించారు. వినిమయ ఎలక్ట్రానిక్స్ విభాగంలో స్మార్ట్ గ్లాసెస్ అత్యాధునిక టెక్నాలజీతో కూడినవని మెటా సీటీవో ఆండ్రూ బాస్‌వర్త్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును అంతర్గతంగా ప్రాజెక్ట్ నజారేగా వ్యవహరిస్తారు. మనం స్మార్ట్‌ఫోన్లను ఏమాత్రం ఉపయోగించని రోజులను దృష్టిలో ఉంచుకుని ఈ గ్లాసులను డిజైన్ చేస్తున్నారు. తొలి ప్రొటోటైప్ 2024లో ఆవిష్కరించేందుకు మెటా ఉద్యోగులు కసరత్తు సాగిస్తుండగా, అత్యాధునిక డిజైన్లు 2029 నాటికి సిద్ధమవుతాయని భావిస్తున్నారు. ఈ గ్లాస్‌లు ప్రామాణిక వీడియో కాల్స్‌కు వెలుపల ఇతరుల హోలోగ్రామ్స్‌తో ఇంటరాక్ట్ అయ్యే వెసులుబాటుతో పాటు యూజర్లకు అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ అందిస్తాయని చెబుతున్నారు. ఇక మెటా ఇప్పటికే రేబాన్ సహకారంతో న్యూ స్మార్ట్ గ్లాసెస్‌ను ప్రకటించగా ఇవి మ్యూజిక్ ప్లే చేయడం, ఫొటోలు తీయడం, వీడియోలను రికార్డు చేయడంతో పాటు ఆయా ఈవెంట్స్‌ను నేరుగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేసే వెసులుబాటు కల్పిస్తాయి.

# ఏడాది ప్రీపెయిడ్ ప్లాన్‌పై జియో 2024 ఆఫర్ ఇలా.. ఇదీ బెనిఫిట్..!

మరో ఆరు రోజుల్లో 2023 కాల గర్భంలో కలిసిపోతోంది. కొత్త ఆశలు, ఆకాంక్షలకు బాటలు వేస్తూ 2024 వస్తోంది. ఈ తరుణంలో ప్రముఖ టెలికం సంస్థ రిలయన్స్ జియో తన యూజర్లకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ఏడాది కాల పరిమితి గల రీచార్జీ ప్లాన్ మీద అదనపు వ్యాలిడిటీ అందిస్తున్నది. ఇప్పటికే యూజర్లకు ఏడాది రీచార్జీ ప్లాన్ అందుబాటులో ఉన్నది. దీనికి 'హ్యాపీ న్యూ ఇయర్ ఆఫర్ 2024' పేరుతో లభించే అదనపు వ్యాలిడిటీ అందిస్తోంది జియో. రూ.2,999 ప్రీ పెయిడ్ రీచార్జీ ప్లాన్‌తో జియో.. ఏడాది (365 రోజులు) వ్యాలిడిటీ అందిస్తున్నది. రోజూ అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 100 ఎస్ఎంఎస్‌లు, 2.5 జీబీ డేటా అందిస్తుంది. తాజా న్యూ ఇయర్ ఆఫర్‌తో మరో 24 రోజులు అదనపు వ్యాలిడిటీ లభిస్తుంది. అంటే రూ.2,999 ప్రీపెయిడ్ ప్లాన్ రీచార్జి చేసుకుంటే 389 రోజులు వ్యాలిడిటీ ఉంటుందన్నమాట. దీంతోపాటు జియో క్లౌడ్, జియో టీవీ, జియో సినిమా యాప్స్‌లో కంటెంట్‌ను ఉచితంగా వీక్షించవచ్చు.

# ఇంటి పనివాళ్ల బాధలు ఇన్నిన్ని కాదు!

అసంఘటిత రంగంలో పనిచేసే వారిలో ఇంటి పనిచేసే కార్మికులు కూడా ఒక భాగం. ఉన్నత, మధ్యతరగతి కుటుంబాల్లో చంటిపిల్లల సంరక్షణ, ఇల్లు శుభ్రం చేయడం, వంట పనులు చేస్తూ ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారు. సెలవులు, హక్కులు, వసతుల లేమి మధ్యనే కాలం వెళ్లదీస్తుండటం విచారకరం. కనీస వేతన చట్టం, పని గంటలు గూర్చి వీరికి తెలియకపోవడం శోచనీయం.




ఉన్నత, మధ్యతరగతి కుటుంబాల్లో ఇంటి పని చేసేవారికి ఒక్క పనంటూ ఉండదు. ఆయా ఇళ్లల్లో ఉండే ప్రతి పని వారే చక్కబెట్టాల్సి ఉం టుంది. వంట పని, ఇంటి పని, పాత్రలు కడగటం, బట్టలుతకడం, ఇస్త్రీ చేయడం తదితర పనులన్నీ రెక్కలు ముక్కలు చేసుకొని ఒక్కరే చేయాలి. ఇవేకాకుండా ఇంటి కాపలా, పెంపుడు జంతువులు సంరక్షణ, గార్డెనింగ్, వృద్ధులు, అనారోగ్యం పాలైన వారికి సేవలందించడం, డ్రైవర్లు, కిరాణా, కూరగాయలు తేవడం ఇలా పలు పనులు చేసేవారంతా ఈ కోవలోకే వస్తారు. ప్రపంచవ్యాప్తంగా 7.6 కోట్ల మంది ఇంటిపని చేసేవారున్నట్టు ప్రపంచ కార్మిక సంఘం (ఐఎల్‌వో) గణాంకాలు చెప్తున్నాయి. మన దేశంలో సుమారు 40 లక్షల మంది ఈ రంగంలో ఉన్నారు. వారిలో 76.2 శాతం మంది మహిళలే. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు, బడుగు బలహీనవర్గాల మహిళలు ఈ రంగంలో ఎక్కువగా కనిపిస్తారు. ఆందోళనకరమైన విషయం ఏమంటే.. ఈ వృత్తిలోకి బాలికలు కూడా రావడం. పని గంటలతో సంబంధం లేకుండా శ్రమ దోపిడికి గురయ్యేవారికి నెలకు కేవలం రూ.2,000- 4,500 వేతనమే అందుతుండటం విచారకరం. ఇలాంటి పనిచేసే మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు జరుగుతుండటం ఆందోళనకరం. యజమానులు, యజమాని కుటుంబసభ్యులు ఈ దురాగతాలకు పాల్పడుతున్నారు. పొట్టకూటి కోసం, కుటుంబ అవసరాల కోసం పనిచేస్తున్నవారిపై అమానుష దాడులు జరుగుతుంటాయి. బయట ప్రపంచానికి తెలియని అకృత్యాలు కోకొల్లలు. యజమానులు, సంస్థలు వారు కూడా మనుషులేనన్న విషయాన్ని గుర్తించాలి. బానిసలు కాదనేది మర్చిపోకూడదు. సమాజంతో పాటు ప్రభుత్వాలు వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. అవసరమైతే వారి కోసం ప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టి అమలుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# ఎన్నికల నామ సంవత్సరం.. 2024లో 40కి పైగా దేశాల్లో ఎలక్షన్లు

కాలగమనంలో మరో ఏడాది ముగింపు దశకు చేరుకున్నది. మరికొద్ది రోజుల్లో 2023కు స్వస్తి పలికి 2024లో అడుగిడబోతున్నాం. రాబోయే ఏడాది యావత్ ప్రపంచానికి ఎంతో కీలకమైనది. ఎందుకంటే, ఈ ఏడాది ఎన్నికల నామ సంవత్సరంగా నిలవబోతున్నది. 21వ శతాబ్దాన్ని శాసిస్తున్న అనేక దేశాల్లో ఎన్నికల కోలాహలం కనిపించనున్నది. ప్రపంచంలోని 40కి పైగా దేశాల్లో 2024లో ఎన్నికలు జరుగనున్నాయి. సుమారు 40 శాతానికిపైగా ప్రజలు ఈ క్రతువులో పాలుపంచుకోనున్నారు. ప్రపంచ జీడీపీలో అత్యధిక శాతాన్ని ఈ దేశాలు కలిగి ఉండటం గమనార్హం. ప్రపంచ పెద్దన్నగా చెప్పుకొనే అమెరికా, అప్పట్లో ఓ వెలుగు వెలిగిన రష్యా, ప్రపంచ శక్తిగా రూపాంతరం చెందుతున్న భారత్, బ్రిటన్, మెక్సికో, దక్షిణాఫ్రికా, చిన్న దేశాలైన ఇరాన్, దక్షిణ సూడాన్, తైవాన్, భూటాన్‌తో పాటు యూరోపియన్ యూనియన్ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే వీటిలో కొన్ని దేశాల ఎన్నికలను యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ఎందుకంటే.. అక్కడ కొలువుదీరబోయే ప్రభుత్వాధినేతలను బట్టి ఆయా దేశాలతో పాటు ప్రపంచ భవితవ్యం ఆధారపడి ఉన్నది. అమెరికా, రష్యా, భారత్, మెక్సికో, బ్రిటన్, దక్షిణాఫ్రికా, యూరోపియన్ యూనియన్ ఈ జాబితాలో ఉన్నాయి.

భారతీయులు అత్యధికంగా ఉండే అమెరికా ఎన్నికలను అటు ఆ దేశంతో పాటు మన భారతీయులు కూడా ఆసక్తిగా గమనిస్తున్నారు. అక్కడ కొలువుదీరే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను బట్టి ఆ దేశంలోని ప్రవాస భారతీయుల భవితవ్యం ఆధారపడి ఉంటుంది. దాంతో పాటు వీసాల సంఖ్య పెంపు, గ్రీన్‌కార్డుల జారీ తదితర అంశాలు దీంతో ముడిపడి ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు. వచ్చే ఏడాది నవంబర్‌లో అమెరికా ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అయితే 81 ఏండ్ల వయసు ఆయనకు ప్రతికూలంగా మారే ప్రమాదం ఉన్నది. అమెరికన్లు మరోసారి ఆయనపై నమ్మకం పెట్టుకుంటారా? లేదా? అనేది తేలాల్సి ఉన్నది. రిపబ్లికన్ పార్టీ తరఫున 77 ఏండ్ల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి బరిలోకి దిగుతున్నారు. ఆ పార్టీ తరఫున అభ్యర్థిత్వం విషయంలో ట్రంప్ కాస్త ముందంజలో ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే పలు అభియోగాలను ఎదుర్కొంటున్న ఆయనపై తాజాగా అక్కడి కోర్టు అనర్హత వేటు వేయడం ప్రతికూలంగా మారింది. పైకోర్టులకు అప్పీల్ వేసుకునే వెసులుబాటు ఉండటం ఊరట కలిగించే అంశం. ఒబామా హయాంలో తన కుమారుడు అయాచితంగా లబ్ధి పొందినట్టు ఆరోపణలు రావడంతో బైడెన్ ప్రచారంలో కాస్త వెనుకబడ్డారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి కూడా బరిలో ఉండటం విశేషం. ఉక్రెయిన్‌కు ఆర్మీ పరంగా అమెరికా అధికంగా సాయం చేస్తున్నదని ఇప్పటికే ట్రంప్ విమర్శిస్తున్నారు. ట్రంప్ మరోసారి అధికారం చేపడితే రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై కూడా ప్రభావం ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉక్రెయిన్‌తో సుదీర్ఘంగా యుద్ధం చేస్తున్న రష్యా కూడా 2024లో ఎన్నికలను ఎదుర్కొంటున్నది. మార్చిలో అక్కడ ఎన్నికలు. సుదీర్ఘ కాలం పాటు అధికారంలో ఉన్న వ్లాదిమిర్ పుతిన్ మరోసారి బరిలో నిలుస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. 71 ఏండ్ల పుతిన్ 2036 వరకు అధికారంలో ఉండేందుకు వీలుగా గతంలోనే రాజ్యాంగ సవరణ చేశారు. అప్పటివరకు అధికారంలో కొనసాగితే అత్యధిక కాలం రష్యాను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించి పుతిన్ సరికొత్త రికార్డు సృష్టిస్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపి తన రాజకీయ ప్రత్యర్థులపై ఆయన ఉక్కుపాదం మోపారు. చిరకాల ప్రత్యర్థి నావెల్నీ ఇప్పటికే జైలు శిక్షను అనుభవిస్తున్నారు. దీంతో ఆయనపై పోటీ పడేందుకు ప్రత్యర్థులే కానరావడం లేదు. 140 కోట్ల జనాభా మన దేశంలో ఏప్రిల్–మేలో ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత అధికార పార్టీ బీజేపీ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ తప్పకపోవచ్చు. హిందీ బెల్టు రాష్ట్రాలు, హిందూ ఓటర్లపైనే బీజేపీ ఆశలు పెట్టుకున్నది. అందుకే ఆ వర్గాన్ని ఆకర్షించే దిశగా ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది. సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్ భావించిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో చతికిలపడ్డ కాంగ్రెస్.. ఇండియా కూటమి సహకారంతో బీజేపీని ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో యూరోపియన్ యూనియన్ ఎన్నికలకు తెరలేవనున్నది. 20కి పైగా దేశాలకు ఈయూ ప్రాతినిధ్యం వహిస్తుండటం గమనించదగ్గ విషయం. బ్రిటన్‌లో ముందస్తు ఎన్నికల సూచనలు కనిపిస్తున్నాయి. జూన్‌లో మెక్సికో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన వారిలో ఇద్దరు మహిళలు ముందంజలో ఉండటం గమనార్హం. మెక్సికో సిటీ మాజీ మేయర్ క్లాడియా షెన్‌బౌమ్, గాల్వేజ్‌లలో ఒకరు ఆ దేశ మొదటి మహిళా అధ్యక్షురాలిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. దక్షిణాఫ్రికా ఎన్నికలు కూడా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. స్వతంత్రంగా ఉండేందుకు మొగ్గుచూపే డీపీపీ అభ్యర్థి లి చింగ్ తే.. తైవాన్ ఎన్నికల్లో గెలిచే సూచనలు కనిపిస్తుండటం చైనాకు మింగుడు పడని అంశం. హిమాలయ దేశం భూటాన్‌లో ఇప్పటికే మొదటి విడత ఎన్నికలు ముగిశాయి. వచ్చే జనవరి 9న రెండో విడత జరుగనున్నది. రక్షణ పరంగా భారత్‌కు భూటాన్ వ్యూహాత్మక దేశం. అక్కడ జరిగిన మొదటి విడత ఎన్నికల్లో భారత్‌కు అనుకూలంగా వ్యవహరించే పీడీపీ ముందంజలో ఉండటం మన దేశానికి ఊరట కలిగించే అంశం. ప్రపంచ గతిని మలుపు తిప్పనున్న ఈ ఎన్నికల్లో ప్రజలు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి మరి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# హైదరాబాద్‌లో రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ షూటింగ్..



రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదల చేయబోతున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. గురువారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది. ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. త్వరలో రామ్‌చరణ్ ఈ షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నారు. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలను చర్చిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు. కియారా అద్వాణీ, అంజలి, సముద్రఖని, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్‌చంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఎస్.తిరుణావుక్కరసు, సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, నిర్మాతలు: దిల్‌రాజు–శిరీష్, దర్శకత్వం: శంకర్.




# విజయకాంత్ బతికుంటే తమిళ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండేవారు : రజనీకాంత్

తమిళ స్టార్ నటుడు, డీఎండీకే చీఫ్ కెప్టెన్ విజయకాంత్ మరణ వార్త తనను ఎంతో బాధించిందని అన్నారు స్టార్ నటుడు రజనీకాంత్ . శుక్రవారం ఉదయం చెన్నైలోని అన్నాసాలైలోగల ఐలాండ్ మైదానంలో కెప్టెన్‌కు రజినీ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ.. విజయకాంత్ మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. సినీ, రాజకీయ రంగాలకు ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. 'నా ప్రియ స్నేహితుడిని కోల్పోవడం దురదృష్టకరం. విజయకాంత్ ఆరోగ్య సమస్యల నుంచి త్వరలోనే కోలుకుంటారని అంతా అనుకున్నాం. అయితే, ఇటీవలే డీఎండీకే మీటింగ్‌లో ఆయన్ని చూడగానే నాలో కాస్త ఆశ పోయింది. ఆయన బతికి ఉండి ఉంటే తమిళనాడు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేవారు. ప్రజలకు ఎన్నో మంచి పనులు చేసేవారు. విజయకాంత్ లాంటి మంచి మనసున్న వ్యక్తి మనకు దొరకడు. ఆయన లేని లోటు పూడ్చలేనిది' అంటూ రజనీ ఆవేదన వ్యక్తం చేశారు.



# నా కల నెరవేరింది

'బబుల్‌గమ్' చిత్రం ద్వారా హీరోగా పరిచయమవుతున్నాడు రోషన్ కనకాల. రవికాంత్ పేరేపు దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం రోషన్ కనకాల పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'చిన్ననాటి నుంచే నటుడు కావాలనే కోరిక ఉండేది. నా కల ఈ సినిమాతో నెరవేరింది. నా బాల్యమంతా తాతగారి యాక్టింగ్ ఇనిస్టిట్యూట్‌లో గడిచింది. దాంతో తెలియకుండానే నటనపై మక్కువ పెరిగింది. లాస్‌ఏంజెల్స్, పాండిచ్చేరిలలో నటనకు సంబంధించిన శిక్షణ తీసుకున్నా. 'బబుల్‌గమ్' సినిమా కోసం షూటింగ్‌కు ముందే వర్క్‌షాప్ నిర్వహించారు. ఇది నా ఏజ్‌గ్రూప్‌కు సంబంధించిన కథ. దాంతో సహజమైన నటనను కనబరిచే అవకాశం దొరికింది.



# బీచ్‌లో గాలం వేస్తున్న అషురెడ్డి..



# వినూత్న ప్రేమకథా చిత్రంలో..

'బేబీ' సినిమాతో యువతరంలో మంచి గుర్తింపును సంపాదించుకుంది కథానాయిక వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఈ భామ ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న తాజా చిత్రంలో కథానాయికగా ఎంపికైంది. వివరాల్లోకి వెళితే..'బలగం' వంటి చక్కటి కథాబలం ఉన్న చిత్రాన్ని నిర్మించిన దిల్‌రాజు ప్రొడక్షన్స్ ప్రస్తుతం సరికొత్త కాన్సెప్ట్‌లతో సినిమాలను రూపొందిస్తున్నది. ఈ కోవలో ఆశిష్ హీరోగా అరుణ్ భీమవరపు దర్శకత్వంలో ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో వైష్ణవి చైతన్యను కథానాయికగా ఖరారు చేశారు. వైవిధ్యభరితమైన ప్రేమకథా చిత్రమిదని, ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఆర్ట్: అవినాష్ కొల్ల, దర్శకత్వం: అరుణ్ భీమవరపు.

# ప్రజా పాలన ను సందర్శించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



సిద్దిపేట డిసెంబర్ 29 అక్షిత న్యూస్.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో రెండవ రోజు ప్రజా పాలన లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట అర్బన్ మండలం చిన్నగుండవెల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్,చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపే మిగతా 4 పథకాల దరఖాస్తులను ఈ రోజు నుండి స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు.అక్కడ ఉన్న దరఖాస్తు దారులతో మాట్లాడి దరఖాస్తులను ఎలా వినియోగించాలో వివరించారు. దరఖాస్తులు కోరువ ఉండడం తో ఉన్నత అధికారుల దృష్టి కి తీసుకవెళ్లి సమస్య పరిష్కారించడం జరిగింది. అధికారులు సమయ పాలన పాటించేలా చూడాలి అని చెప్పడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకొంది అని అన్నారు.పత్రి ఒక్క అర్హునికి ఈ పథకాలు అందేలా ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకువెళ్లి ముందుండి నడిపిస్తాను అని అన్నారు. ప్రజల ఎవరు కూడా భయాందోళన పడద్దు జనవరి 6వ తేదీ తర్వాత కూడా దరఖాస్తులను ప్రభుత్వ కార్యాలయంలో(%ఎతీశీ, ఎజూనశీ శీటటఱఎవ%) తీసుకోవడం జరుగుతుంది అని భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,పద్మరెడ్డి,ఎల్లారెడ్డి, మల్లయ్య,వెంకట్ రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి,కలీమ్ ఉద్దీన్,శ్రీనివాస్ రెడ్డి,నర్సింహులు,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించాలి

## -ప్రజాపాలన కార్యక్రమంను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా





జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలి..పార్టీలకు అతీ తంగా పనిచేసి పేదలందరికీ చేరే విధంగా చూడాలనిజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాపాలన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శిం చారు..పట్టణకేంద్రంలోని 4,8,9,13 వార్డ్ లలో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే పల్లా కలియతిరుగుతూ అధికారులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలన్నారు.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు..

# ప్రజలకు అన్ని పథకాలు అందజేస్తాం,...కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరేళ్ల భాస్కర్.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నగరం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరేళ్ల భాస్కర్ ఉప సర్పంచ్ బట్టి రాజలింగం గౌడ్, మాజీ దేవస్థానం చైర్మన్ చల్లా సురేందర్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి,జంగిలిస్వామి హాజరై ప్రజలకు అన్ని పథకాలను అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల తర్వాత అధికారంలోకి రాగానే తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి రాగానే వందరోజుల సమయంలోపు అన్ని పథకాలను అమలు చ చేస్తుందని , అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన,గడీల పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలందరికి అభయ హస్తం ...ప్రజా పాలన ప్రతిష్టాత్మకం





## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల

నకిరేకల్, అక్షిత ప్రతినిధి

ప్రజాపాలనలో అభయహస్తం గ్యారంటీలు దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది పొందేలా అమలు చేస్తామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భం గా శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ అందరి ఆశీర్వాదంతో మీరు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు..గడిసిన 10 సంవత్సరాలో పాలనలో పేద వారికి ఒక్క రేషన్ కార్డులు, ఇండ్లు రాలేదని,రాష్ట్రంలో అధికారంలో వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షలకు పెంపు స్కీమ్ లను అమలు చేశామని ఆయన తెలిపారు.ప్రతి స్కీమ్ లను ప్రతి ఒక్కరికి లబ్ది పోందేలా అమలు చేస్తామని తెలిపారు.రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారుమన ప్రభుత్వం మన కోసం పనిచేసే ప్రభుత్వం అని తెలిపారు.వార్డులో చాల సమస్యలు ఉన్నాయి, వాటిని కచ్చితంగా పరిష్కారిస్తాం అని ఆయన తెలిపారు.శాసన సభ్యులు వెంట నకిరేకల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వర రావు,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నివేదికలు సిద్ధం





నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నివేదికలను ఎన్నికల వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, డి. ఎమ్. నిమ్జే, సంతోష్ కుమార్ లు పరిశీలించారు.శుక్రవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎలక్షన్ ఎక్సపెండిచర్ టీమ్ లకు సంబంధించిన అధికారులతో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చులు, రి - కన్సిలేషన్, మొదలగు వాటిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల నివేదికలను సతీష్ గురుమూర్తి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల నివేదికలను డి.ఎం. నిమ్జే, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల నివేదికలను సంతోష్ కుమార్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్, సూపర్ ఇంటెండెంట్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మంచోజు శివ ప్రమాదవశాత్తు మరణించగా నేడు వారి కుటుంబానికి అండగా రెండు లక్షల రూపాయల గులాబీ పార్టీ ఇన్సూరెన్స్ చెక్ ను శివనగర్ లోని వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శివ కుటుంబ సభ్యులకు చెక్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా తోడుగా ఉంటుందని కేసీఆర్,కేటీఆర్ నాయకత్వనా ప్రతి కార్యకర్తను ఆదుకుంటామని ఎమ్మెల్యే అన్నారు.గులాబీ జెండా మోసే ఏ కార్యకర్త పార్టీ వదులుకోదని అట్లాంటి నిఖార్సుగా పని చేసే కార్యకర్తలు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే 2లక్షల రూపాయలు అందించి ఆదుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని అన్నారు...ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ ముఖ్య నాయకులు పాల్గోన్నారు.



# జడ్పీటీసీ ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగాం నియోజకవర్గం తరిగొప్పుల జడ్పీటీసీ పద్మజ తండ్రి చింతకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు..విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని ప్రభాకర్ రెడ్డి చిత్రపటం వద్ద పూలుచల్లి నివాళులు అర్పించారు.. అనంతరం జడ్పీటీసీ పద్మజ కుటుంబాన్ని పల్లా పరామర్శించారు..ఆయన వెంటా మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు..

# రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని సుంకిశాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ఈ కార్యక్రమానికి శ్రీనివాస రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి చండూరు శ్రీనివాసులు స్పెషల్ ఆఫీసర్ ఏ డి. ఎస్. ఎల్. ఆర్. నల్లగొండ పాల్గొనడం జరిగింది. ప్రజలు అందరు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరాడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ జి. దేవర సింగ్ , గ్రామ సర్పంచ్ బూషిపాక రాములు, ఆర్ ఐ దయాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నూతన కుమార్, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 30 డిసెంబర్ 2023 | పేజీలు : 8


## మంత్రి తుమ్మల చొరవతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి మహర్దశ



వార్త 8లో

# అర్హులకు ప్రగతి ఫలాలు.. అభయ హస్తం గ్యారంటీలు అమలు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ఆర్ డిఓ, నల్గొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి రవి తెలిపారు. శుక్రవారం కనగల్ మండలం ఇస్లాంనగర్ గ్రామపంచాయతీ, నల్లగొండ మున్సిపాలిటీ పరిది లోని 26వ వార్డు గాంధీ పార్క్, 12వ వార్డు స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమా లలో నల్లగొండ ఆర్డిఓ పాల్గొన్నారు. 12 వ వార్డ్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభయ హస్తం గ్యారెంటీలను అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమాలని చేపట్టి అభయహస్తం దరఖాస్తులను...మిగతా 2లో





## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వార్త 2లో



## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

వార్త 8లో



## రక్తదానం... మహాదానం


రాగ్యానాయక్ కు ఘననివాళులు

ఎంఎల్‌ఏ బిఎల్ఆర్



వార్త 2లో

## మేడిగడ్డ... అవినీతి అడ్డ



వార్త 3లో



## సమన్వయంతో సత్వర న్యాయం

వార్త 5లో



## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ

వార్త 8లో

# అర్హులకు ప్రగతి ఫలాలు..అభయ హస్తం గ్యారంటీలు అమలు






(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుండి సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సేకరించిన దరఖాస్తుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఐదు గ్యారంటీ లు అమలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు దరఖాస్తులను అందజేసి ఏ పథకానికి ఏ విధంగా లబ్ధి జరుగుతుందో ప్రజలకు వివరించారు. పెన్షన్ కోసం చేయుట పథకం కింద వృద్ధులు, గీత కార్మికులు, వితంతు, చేనేత కార్మికులు ఒంటరి మహిళ మొదలుకు వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పూరించేటప్పుడు విధిగా పనిచేసే సెల్ నెంబర్ మాత్రమే నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమాలలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, కనగల్ ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఎంపీపీ షేక్ పాషా, సర్పంచ్ హేమ నాయక్, నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, 12 వార్డ్ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం రఘునందన్ రావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం రఘునందన్ రావు అన్నారు.శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమ పర్యవేక్షణ నోడల్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి కూసుమంచి మండలం గైగోళ్లపల్లి ఖమ్మం నగరం 7వ డివిజన్ లోని మహిళా ప్రాంగణం టేకులపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయంల ఏర్పాటు చేసిన గ్రామ సభలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు పరచడానికి అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులు సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 28 నుండి జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు సరమర్పించాలని దరఖాస్తుల సమర్పణకు ఎలాంటి ధృవపత్రాలు అవసరం లేదని కేవలం మీవద్ద ఉన్న ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు మాత్రమే దరఖాస్తు ఫారంతో జతపర్చాలన్నారు.రేషన్ కార్డు లేని వారు తమ ఇంటి యజమాని పేరున ఉన్న రేషన్ కార్డు నెంబర్‌తో నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ప్రతిష్టాత్మక 6 గ్యారెంటీల పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు.ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు ఫారం సరిపోతుందని పథకాల వివరాలు సూచించన మేరకు కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏ పథకం వర్తిస్తుందో ఆ మేరకు వివరాలు పూరించాలన్నారు. సభల్లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ సిబ్బంది దరఖాస్తుదారులకు దరఖాస్తు పూరించేందుకు తగు సలహాలు సూచనలు చేస్తారన్నారు. ప్రజాపాలన సభ రోజున వీలుకాక దరఖాస్తు సమర్పించని వారు జనవరి 6 లోపు వార్డు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తమ దరఖాస్తులు సమర్పించవచ్చని ఎటువంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు.అధికారులు కార్యక్రమ ప్రత్యేకత గుర్తించి చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సమర్పించిన దరఖాస్తుల్లో ఒక్క దరఖాస్తు గల్లంతు అవకుండా పకడ్బందీగా భద్రపరచి డాటా నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 62 టీములు ఏర్పాటు చేసినట్లు ఒక్కో టీముల 10 మందికి తగ్గకుండా అధికారులను నియమించి తహసీల్దార్ ఎంపిడివో మునిసిపల్ కమీషనర్లు టీమ్ లీడర్లుగా దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి దరఖాస్తుల పూరణలో ప్రజలకు తోడ్పాటు అందిస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు పూర్తి ఉచితంగా ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుఫారం తో పాటు ఆధార్ రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు జతచేయాలని అన్నారు. ఉమ్మడి కుటుంబ రేషన్ కార్డు ఉంటే అన్ని దరఖాస్తుల్లో ఆ రేషన్ కార్డు నెంబర్ పొందుపర్చాలని ఆయన తెలిపారు.రైతు భరోసా పథకం గురించి పట్టాదారు పాస్ బుక్ సర్వే నెంబర్ విస్తీర్ణం తదితర వివరాలు పొందుపర్చాలన్నారు. సమర్పించిన దరఖాస్తు రశీదు తీసుకొని భద్రపర్చుకోవాలని ఆయన అన్నారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్లతో పాటు టీమ్ లీడర్ కి అప్పగించాలని టీమ్ లీడర్ స్వయంగా ఎంపిడివో కార్యాలయానికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి సహాయ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి శ్రీలత మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేత గైగోళ్లపల్లి గ్రామ సర్పంచ్ శ్యామసుందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం... మహాదానం

## రాగ్యానాయక్ కు ఘననివాళులు

## ఎంఎల్ఏ బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే కీ.శే దీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతిని శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. తొలుత కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో రాగ్యానాయక్ చిత్రపటానికి, ఆర్టీసి బస్సు స్టేషన్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పి.రామలింగయ్య, మహబూబ్ అలీ, డిసీసీ అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, రాష్ట్ర శాసనమండలి మాజీ చీఫ్ విప్ డీ.భారతి రాగ్యానాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులూ డీ.స్కైలాబ్ నాయక్, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, గాయం ఉపేందర్ రెడ్డి, అర్జున్, మంజానాయక్, సిద్ధునాయక్, దామరచర్ల ఎంపిపి నందిని రవితేజ, నాగునాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అన్నివర్గాలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం బస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, తదితరులు రక్తదానం చేశారు.అదేవిధంగా బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్, నానిక్యనాయక్, డి.తిరుపతినాయక్, భీమ్లా నాయక్, భాషనాయక్, చందు నాయక్, సేవ్యా నాయక్, ఉద్యోగులు రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మల్లేశ్వరమ్మను పరామర్శించిన భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం రివర్ ఆసుపత్రిలో ఈ నెల 27న గుండె ఆపరేషన్ చేయించుకున్న మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తల్లి అయిన తిరునగరు మల్లేశ్వరమ్మని శుక్రవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆమె ఆరోగ్య, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని కోరారు.



# మేడిగడ్డ...అవినీతి అడ్డ

## ప్రజల ముందుకుకాళేశ్వరం వాస్తవికత

## అక్రమాలపై జ్యూడిషల్ విచారణ

## ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణకు చర్యలు

## మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన రాష్ట్ర మంత్రుల బృందం

## రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**జయశంకర్ భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవిక అంశాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించి ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లాలో మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీని రాష్ట్ర నీటిపారుల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కూడిన మంత్రుల బృందం రాష్ట్రస్థాయి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనార్థం జిల్లాకు వచ్చిన మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తు మొదలగు అంశాల పై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈ.ఎన్.సి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్ లో మేడిగడ్డ లోని ఒక పిల్లర్/ పియర్ 1.256 మీటర్ల వరకు కుంగిందని, డ్యామేజ్ ఇంకా నిర్ధారణ జరుగుతోందని, ప్రస్తుతం కాపర్ డ్యాం నిర్మాణం జరుతోందని, ఈ నిర్మాణం అనంతరం మరమ్మత్తులు లేదా పునర్ నిర్మాణం చేయాల్సి ఉందని, కొత్త గేట్లు కూడా అమర్చాల్సి ఉంటుందని నిపుణుల కమిటీ సూచీ%శీ%చిందని ఈ.ఎన్.సి తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయాంలో 38 వెల కోట్ల తో 16.40 లక్షల ఎకరాల ఆయకట్టు అందించేందుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రణాళిక రూపొందించడం జరిగిందని, 11వేల కోట్లు సైతం ఖర్చు చేసామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టు ప్రణాళిక ను మేడిగడ్డ వద్దకు మార్చిందని, ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.95,000 కోట్ల ఖర్చు చేసి, దాదాపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పడిందని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు అని చెప్పారు. అద్భుతం అన్నారని, కానీ మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ కావడం దురదృష్టమని, అక్టోబర్ 21 నాడు ప్రాజెక్టు పెద్ద శబ్దంతో కుంగడం జరిగిందని, ఆనాటి ముఖ్య మంత్రి, ఇరిగేషన్ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నోరు మెదపలేదని, ఎక్కడ రివ్యూ చేయలేదని,స్టేట్ మెంట్ ఇవ్వలేదని అన్నారు. సి.డబ్ల్యూ.సి ప్రాజెక్టు నిర్మాణానికి 80 వేల కోట్లకు ఆమోదిస్తే ఇప్పుడు లక్ష నర కోట్లు వరకు ఖర్చు జరుగుతుందని అన్నారు. మేడిగడ్డ ఒక్కటే కాదని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా నష్టం జరిగిందని, వాటిని పరిశీలించాలని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవకతవకలపై జ్యూడిషల్ విచారణ చేపడుతామని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరానికి జాతీయ హోదా సాధించడంలో విఫలమయ్యారని, ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగి పోవటం, నష్టం వివరాలు ప్రజలకి వివరించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రా సంపద సక్రమంగా వినియోగించాలని ఉద్దేశంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గోదావరి జలాలతో భూపాలపల్లి పెద్దపల్లికి సాగునీరు, తాగునీరు అందించాలని, మంథని ప్రాంతం పూర్తిస్థాయిలో నష్టపోయిందని ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముంపు ప్రాంతాలను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్ట్ కట్టి ఉంటే తెలంగాణ కు గ్రావిటీ ద్వారా సాగునీరు వచ్చి ఎంతో లాభం జరిగేదని, గత ప్రభుత్వాల వైఫల్యాల వల్ల తెలంగాణ కు నష్టం జరిగిందని, పంపు హౌస్ లలో నాణ్యత లేని మోటర్లను బిగించారని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని అన్నారు.అవసరం లేకున్నా 3 వ టిఎంసి పనులు చేపట్టారని ఈ ప్రాజెక్టుకు వాడిన మోటార్లు మొత్తం అసెంబులెడ్ మోటార్లని, ఒక్కో మోటర్ కు రూ. 4 వేల కోట్లు చెల్లించారని, నల్లగొండ జిల్లా కు సాగునీరందించే ప్రాజెక్టులపై చిన్న చూపు చూసారని మంత్రి అన్నారు.రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 148 మీటర్లకే ఒప్పందం చేసుకున్నారని, దీని వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని, చేపట్టిన నిర్మాణాలు నాణ్యత గా కట్టివుంటే ఈ సమస్య వచ్చి ఉండేదా అని ప్రశ్నించారు. 2022 ఏప్రిల్ 28 న మేడిగడ్డ బ్యారేజీలో సమస్య ఉందని, వెంటనే మరమ్మతులు చేసి ఉంటే ఇలా అయ్యేది కాదని అన్నారు. టెండర్లులలో చూపిన ఆసక్తి నాణ్యతలో కానీ మరమ్మతులు లో కానీ ఎందుకు చూపలేదని, వీటన్నింటిపైన సమాదానాలు చెప్పాలని, ఇది ఒకటో రెండో పిల్లర్లతో ఆగదని, రాఫ్ట్ కింద ఉన్న ఇసుక ప్రపర్ చూసి ఉంటే ఇలా అయ్యేది కాదని అన్నారు.వరదలు వచ్చునపుడు స్టాప్ లాక్ గేట్లు ఎందుకు పనిచేయలేదని,పని చేయకపోతే అందుకు సంబంధించిన అధికారులపైన ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఉన్న నీటినే సక్రమంగా వాడలేనప్పుడు , మరి మూడో టీఎంసీ నీటి వినియోగానికి ఎందుకు నామినేషన్ లో పనులు మొదలు పెట్టారని, ఈ పనులలో టన్నెల్ కాదని ఆఘమేఘాల మీద పైపు లైన్ లు పనులు చేశారనే అంశాల పై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ప్రదేశాన్ని పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి 4.30 గంటలకు మంత్రుల బృందం అన్నారం బ్యారేజీ పరిశీలనకు బయలుదేరి అన్నారం బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు 4.46 నిమిషాలకు మంత్రుల బృందం చేరుకున్నారు. అన్నారం బ్యారేజీని మంత్రుల బృందం పరిశీలించిన అనంతరం హైదరాబాద్ కు సాయంత్రం 5 గంటల 18 నిమిషాలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అర్%డ%బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, బి.సి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎం.ఎల్.సి. జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఈ ఎన్ సి మురళీదర్ రావు, ఈ.ఈ తిరుపతి రావు,తదితర అధికారులు, ఇప్పుడు జడ్పిటిసిలు, ఎంపీపీలు, పాల్గొన్నారు.



# అభినవ్ సర్దార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో (రిత్విక) చేతుల మీదుగా భూమి పూజ

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని కోసుపటేల్ గూడ లో అభినవ్ సర్దార్ ఫౌండేషన్. వారు కుటుంబ సభ్యులతో వచ్చి తమ దయా గుణంతో స్కూల్ బిల్డింగ్ సమకూర్చారు. గత రెండు రోజుల క్రితం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగింది. ఈ రోజు నూతన పాఠశాల భవనానికి వారి కూతురు (రిత్విక) చేతుల మీదుగా భూమి పూజ చేసినారు. ఈ కార్యక్రమంలో %ూుణూ% చౌహాన్ అమిత్. హెడ్ మాస్టర్ విజయ్ ప్రకాష్. ఉపద్యాడు చౌహాన్ ఆత్మరాం. గ్రామ పటేల్ రావుజి. తుడుందెబ్బ అధ్యక్షుడు యాదవ్ రావ్. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..



# రామన్నపేట మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా

## సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వేముల

- గత పది సంవత్సరాల పాలన ఇష్టానుసారంగా జరిగింది
- గతం గతహా నేటి నుండి నూతన పాలనకు శ్రీకారం చుట్టాలి
- రామన్నపేట మండలం అన్ని రకాలుగా వెనుకబడి ఉంది
- ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**







రామన్నపేట మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సమావేశంలో కొద్దిమంది ఎంపీటీసీలు గత ప్రభుత్వ పాలనలో చేసినటువంటి పనులకు సంబంధించి అవినీతి జరిగిందని ఆరోపణలు చేసి సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పరిపాలన ఇష్టానుసారంగా జరిగిందని, ఎంపీటీసీ సభ్యులు ఆరోపిస్తున్న అవినీతిపై ఇప్పుడు సభలో వాదోపవాదాలు చేసుకోకుండా అప్పుడు చేపట్టి పనులపై ఉన్నటువంటి తీర్మానాలపై ఎంక్వయిరీ చేయించి ఎవరు అవినీతి చేశారు. అనేదానిపై ఆరోపణలు లేదా నిందలు వేయాలని ఊరికనే ఒకరిపై ఒకరు దురుసుగా మాట్లాడుకోవద్దని ఈ ఎంక్వయిరీ సంబంధించి సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేసి జిల్లా స్థాయికి పంపించి ఒక స్పెషల్ ఆఫీసర్ తో ఎంక్వయిరీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించాలని అన్నారు. గతం గతహా నూతన పాలనకి శ్రీకారం చుట్టాలని ఈ పరిపాలనకి ప్రజాప్రతినిధులు అధికారులందరూ సహకరించి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. వ్యవస్థ మొత్తం తప్పుగాడిలో ఉన్నదని గతంలో ఏ స్కీం పెట్టిన అది స్కామ్ గానే మారిందని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో శిలాఫలకాలు వేశారని దానితో ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని వాటికి పూర్తి చేయడానికి నిధులు లేవని సాంక్షన్లో సరిగ్గా లేవని టెండర్లు లేవని ఈ పథకాలకు సంబంధించిన పనులు ప్లానింగ్ ప్రకారం అమలు చేయడం లేదని అన్నారు. ఇకనుండి చేయబోయే పాల పాలనలో అభివృద్ధి పనులకు సంబంధించి పక్క ప్రణాళికతోనే ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులు అవి అభివృద్ధి పనులైనా సరే చేయకుండా ఆగిన ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. భువనగిరి నుండి చిట్యాల రోడ్డుకు నాలుగు లైన్ల ఏర్పాటుకు పూర్తిగా ఆమోదం లభించిందని ఆ ఫైల్ ప్రాసెస్ లో ఉన్నదని త్వరలోనే పనులు ప్రారంభ దిశగా అడుగులు వేస్తాయని అన్నారు. రామన్నపేట మండలం అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని అన్నారు. అభివృద్ధి లో ముందుకు తీసుకపోతననీ హామీ ఇచ్చారు. రామన్నపేట ను పాత నియోజకవర్గ పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు స్వతంత్రం ఇస్తూ పనులు ముందుకు సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, తతశీల్దార్ లాల్ బహదూర్, ఎంపీఓ అంజిరెడ్డి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్, కేసుననమోదు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ నిబంధలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు వేములపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ అఫిసర్ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని రావులపెంట గ్రామ శివారులోని మూసి నది నుండి శుక్రవారం ఉదయం అక్రమంగా ఇసుకనుతరలిస్తుండగా మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొనిఅక్రమ ఇసుక రవాణా కు పాల్పడిన మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన తంగెళ్ళ జానకి రెడ్డి, ట్రాక్టర్ నెంబర్ ఎపి 21టిఎ 5224 ,ట్రాలి నెంబర్ ఎపి 21టీసి 3854, తోపాటు అదే గ్రామానికి చెందిన చెనగాని శ్రీనివాస్ , టిఎస్ 05 యుఇ 3683,ట్రాలీ నెంబర్ టి ఎస్ 05 ఇఎస్ 5336, జిల్లా రవి ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రాములోరికి అక్షింతలు



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య రాముడి నుండి వచ్చిన అక్షింతలను నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా స్వాగతం పలికి గ్రామ వీధులలో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్క కవితా రాఘవేంద్రర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను రెండు రోజులు మన గ్రామంలోని రామాలయంలో పూజలు నిర్వహించి ,జనవరి 1 వ తేదీన గ్రామంలోని ప్రతీ గడపకు పంచడం జరుగుతుంది, ఆ అక్షంతలను జనవరి 22వ తేదీన శ్రీరాముడి విగ్రహా ప్రతిష్ట రోజున రాముడి ఫోటో పై చల్లి తర్వాత మన ఇంట్లో వాళ్ళందరి పైన వేసుకొని మిగతా అక్షింతలు శుభ కార్యాలకు వాడుకొనవలెను అని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు టి రాములు,గుండాల సత్యనారాయణ, విఠల్ రెడ్డి,స్వామి, జంగా రెడ్డి,గాదె శేఖర్, నర్సింహారెడ్డి వెంకటేష్ చారి, తదితరులు పాల్గొన్నారు “

# తడకమల్ల పీఏసీఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాసం

**జనవరి 18న పిఏసీఎస్ సమావేశం**

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం తడకమల్ల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా సహకార శాఖ అధికారికి ఏకగ్రీవంగా తీర్మాణాన్ని అందజేశారు. దీంతో జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ ఆదేశానుసారం జనవరి 18న ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సభ్యులు చెన్నరాని శ్రీనివాస్, ఽ సభ్యులు పేర్కొన్నారు.

# సాధు రమేష్ రెడ్డి కు ఈసారైనా న్యాయం జరిగేనా....?






**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సాధు రమేష్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా గతంలో పాలేరు నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ గా భాధ్యతలు నిర్వర్తించి పాలేరు నియోజకవర్గంలో తుమ్మల విజయం సాధించుటలో కీలక పాత్ర వహించారు.తుమ్మల మంత్రిగా చేసిన సమయంలో ఆయన నమ్మిన బంటుగా అనుచరుడిగా ఉన్న సాధు రమేష్ రెడ్డి ని ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమించే సమయంలో సామాజిక సమీకరణాల నేపథ్యంలో ముస్లీం మైనార్టీలకు అవకాశం ఇవ్వటంతో రమేష్ రెడ్డికి అవకాశం దక్కలేదు.అనంతరం తుమ్మల వెంటనే ఉన్నారు.తుమ్మల తో పాటు సాధు రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినప్పటి నుంచి ఆయన విజయం సాధించే వరకు అవిశ్రాంతగా సాధు రమేష్ రెడ్డి ఏంతో కృషి చేశారు.తుమ్మల గెలుపులో కీలక భూమిక పోషించారు.తుమ్మల నాగేశ్వరరావు ని నమ్ముకోని ఉన్న సాధు రమేష్ రెడ్డి కి ఈ సారైనా ఏదైనా నామినేటెడ్ పోస్ట్ వస్తుందని ఆయన అభిమానులు ఏదురు చూస్తూన్నారు.ఖమ్మం జిల్లాలో ఉన్న నామినేటెడ్ పోస్ట్ లు సుధా చైర్మన్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లలో ఏదైనా అవకాశం లభిస్తుందోనని ఆయన అభిమానులు ఏదురు చూస్తూన్నారు.తుమ్మల సాధు రమేష్ రెడ్డి ని కరుణీస్తారో లేదో వేచి చూడాలి మరి.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోనినెర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు శుక్రవారం అకాలంగా మృతి చెందడంతో మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరమల్ల నవీన్ కుమార్, వార్డు సభ్యులు నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, నోముల విష్ణు, ఆవుల యుగెందర్, ముత్యాల శివ, చిప్పలపల్లి స్వామి, నోముల తిలక్, చిప్పలపల్లి రామచంద్రం, తదితులు పాల్గొన్నారు.



## ఇరుగు బిక్షం మృతదేహానికి నివాళులు అర్పించిన భాస్కర్ రావు

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇరుగు వెంకటయ్య తండ్రి ఇరుగు బిక్షం (78) గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు శెట్టిపాలెం గ్రామంలోని మృతునినివ్వగృహములోభిక్షంపార్థివదేహాన్నిసందర్శించిపూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వెంకటయ్య ,కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి, మాడ్గులపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, స్థానిక సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, వేములపల్లి సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,మాజీ సహకార సంఘం చైర్మన్ కాట్రగడ్డ రాజ గోపాల్ రావు, నాయకులు రేగూరి రాము,నక్కనాగరాజు, జడ మట్టయ్య, గొట్టే పెద్ద సైదులు, పుట్టల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షిత , చిట్యాల:**

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన అంతటి పారిజాత నరసింహ గౌడ్ హాజరై మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. నకిరేకల్ శాసన సభ్యుడు వేముల. వీరేశం ఆదేశానుసారం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానించిన రామన్నపేట జర్నలిస్టులు.



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును శుక్రవారం కార్యాలయ ఆవరణలో ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఏటెల్లి శ్రీనివాస్, కనతాల శశిధర్ రెడ్డి, మహమ్మద్ తాకియుద్దీన్, బోయపల్లి యాదయ్య, శివరాత్రి రమేష్, లవణం ఉపేందర్, కొండ మల్లేశం గౌడ్, మహమ్మద్ గౌస్, బత్తుల గణేష్ గౌడ్, జినుకల శ్రీనివాస్, ముత్యాల రమేష్, పాల్గొన్నారు.

## సమన్వయంతో సత్వర న్యాయం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సఖి సెంటర్ నల్లగొండ నందు మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలికల మరియు మహిళల లైంగిక వేధింపులపై సమన్వయ సమావేశం బాలల పరిరక్షణ విభాగం, పోలీస్ శాఖ సఖి సిబ్బంది సమన్వయంతో శుక్రవారం సమావేశం నిర్వహించడం ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి మాట్లాడుతూ గృహహింస చట్టం కేసులు, పోక్సో కేసులు , మహిళలకు బాలికలకు సంబంధించిన ఏ విధమైన కేసులు వచ్చినా అన్ని శాఖల సమన్వయంతో ఒకే చోట సత్వర న్యాయం జరిగేలాగా కలిసి త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని తెలిపారు ఇందుకు అనుగుణంగా కలిసి పనిచేయడం ద్వారా బాధితులకు నమ్మకాన్ని పెంపొందించడం కోసం కలిసి పని చేయాలని తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారికి సత్వర న్యాయం కలిగించేందుకు పనిచేయాలని అందరి కలుపుకొని పోయి వారికి త్వరగా అందించాల్సినటువంటి రిలీఫ్ ని అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాల రక్ష కోఆర్డినేటర్ హరిత జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేష్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ పోలీస్ సిబ్బంది,సఖి కౌన్సిలర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరద ముంపుకీ శాశ్వత పరిష్కారం..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను గౌరవ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీతో కలిసి పరిశీలించిన గౌరవ కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది. పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని, పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని తెలియచేశారు. అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతిసారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను, శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,




ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని తెలియచేశారు. అనంతరం లింగంపల్లి విలేజ్ వద్ద నిర్మిస్తున్న కల్వర్ట్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్ధన్ రెడ్డి, పద్మారావు, గోపాల్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్, అజీమ్, సుభాష్ రాథోడ్, నటరాజ్, రవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ సైలన్సర్ మారిస్తే చర్యలు తప్పవు

### -నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బైక్ సైలన్సర్ మారిస్తే చర్యలు తప్పవని నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్ అన్నారు.నిన్న నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద మోడిఫైడ్ సైలన్సర్ తో రోడ్డు పై మితిమీరిన వేగం శబ్దం తో వెళ్తున్న బైక్ ను పట్టుకొని సైలన్సర్ తొలగించారు.యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సంధర్బంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ బైక్ సైలెన్సర్ తోలగించి రోడ్ల పై తిరిగితే చర్యలు తప్పవన్నారు.కంపెనీ ఇచ్చిన సైలెన్సర్ మార్పులు చేసి శబ్ద కాలుష్యం వచ్చే విదంగా బైక్ నడిపినా చర్యలు తీసుకుంటామని మండల ప్రజలకు తెలియాజేశారు.

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అందేలా చూస్తాం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పర్యటించి అక్కడి ఏర్పాట్లను జోనల్ కమిషనర్ శ్రీమతి.మమత తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరాలకు అనుగుణంగా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసిన కేంద్రాల ఇంచార్జ్ అధికారులు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని,ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలిశంశి గూడ వార్డ్ కార్యాలయం,పీజేఆర్ నగర్,ద్వారక నగర్,వెంకటేశ్వర నగర్,ఆర్.పి కాలనీ,అల్విన్ కాలనీ,వివేకానంద నగర్ డివిజన్.నడిగడ్డ తండా,మియపూర్ డివిజన్.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని,ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనమే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానం అని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శుక్ర వారం రోజు అల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడాలో వార్డ్ కార్యాలయం,పీజేఆర్ నగర్ నందు ఏరాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంలో ప్రజలకి తెలియజేస్తుంది ఏంటంటే,బయట ఉన్న అపోహలను నమ్మవద్దని,దరఖాస్తు ఫారం లు పుష్కలంగా సెంటర్ ల వద్ద అందుబాటులో ఉంచడం జరుగుతుందని,ప్రజలు నేరుగా సెంటర్ ల వద్దకు వచ్చి అప్లికేషన్స్ ఫారం లు తీసుకోవచ్చు అని,ఫారం ఫిల్ చేయడానికి ఎలాంటి సందేహాలు ఉన్న అధికారుల సహాయం తీస్కొని ఫారం ఫిల్ చేయవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులం దరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ కేసులలో ఇరికించారు:

### ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్

**తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి......**

ఆరాధ్య ఫౌండేషన్ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నా పై అక్రమ కేసులు పెట్టారని తాడోజు శ్రీకాంత్ రాజ్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భూదాన్ పోచంపల్లిలో మాకు సర్వేనెంబర్ 33లో 17 గుంటల భూమి ఉందని అట్టి విషయమై మాట్లాడడానికి నేను అక్కడికి వెళ్ళగా తాగుబోతు అని అంతర్రాష్ట్ర ముఠా అని తప్పుడు కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ పార్టీలకు అతీతంగా కేవలం పేదల కోసం మాత్రమే పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులు ఆకవరం లక్ష్మణా చారి, గజ్జి రవి, వెంకటా చారి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆచారి, గౌరవాధ్యక్షులు వీరేందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు నరసింహ, యూత్ అధ్యక్షులు కొమ్ము లింగస్వామి, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తుంగతుర్తి అధ్యక్షులు అంబటి రాములు, శాలిగౌరారం అధ్యక్షుడు దుర్గయ్య, నాయకులు వాసం అభిలాష్, కొమ్ము విజయ్ జైపాల్ నాయక్, బద్రి లక్ష్మణాచారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 29న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే జాతీయ సగర మహాసభను విజయవంతం చేయండి.నరసింహ సాగర్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వచ్చే సంవత్సరం 2024 ఫిబ్రవరి 29న ఢిల్లీలోని రామ్ లీలా మైదానం లో జరగబోయే జాతీయ సగర మహాసభను అధిక సంఖ్యలో సగరులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు బంగారి నరసింహసాగర్ గెలుపునిచ్చారు. శుక్రవారం జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయం లో జాతీయ భగీరథ జన్ కళ్యాణ్ యాత్ర సందర్భంగా నిర్వాహకులు సంఘానికి విచ్చేసిన సందర్భంగా వారిని సగర సంఘం సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సగర మహిళలు హారతులు పట్టి భగీరథ మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బంగారం నరసింహ సాగర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సగర కులస్తులను ఏకం చేసేందుకు జాతీయ భగీరథ జన్ కళ్యాణ్ యాత్ర నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయం అన్నారు. గత నాలుగు నెలల క్రితం ప్రారంభమైన ఈ యాత్ర దేశవ్యాప్తంగా ఉన్న జిల్లాలలో పర్యటించి తెలంగాణ జిల్లాకు రావడం మంచి పరిణామం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సగరులందరూ ఫిబ్రవరి 29న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగే జాతీయ సగర మహాసభ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



తెలంగాణ రాష్ట్రం నుండి కూడా సగరులందరూ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సాగర సంగం నాయకులు కె.పి.రాములసాగర్, గిన్నె భీమయ్య సాగర్, ఆర్కే దయసాగర్, అస్కానీశ్రీనివాస్ సాగర్, ఏం రాములు సాగర్ ఇన్ రామకృష్ణ సాగర్ రాచర్ల శ్రీనివాస్ సాగర్ సిహెచ్ శ్రీనివాస్ సాగర్, ఎస్ గంగాధర్ సాగర్ ,జి కుసుమాసాగర్, అలివేలు సాగర్ జ్యోతి సాగర్ శాంత సాగర్ చంద్రమోహన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను వెంటనే నిలిపివేయాలి:



**అక్షిత , చిట్యాల:**

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పంచాయతీ శివారులోని ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటేడ్ పరిశ్రమ విస్తరణకు జనవరి 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని జిల్లా యువజన సంఘల సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడు గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల ఉన్న గ్రామ ప్రజలు ఈ పరిశ్రమ నుండి విడుదలయ్యే పొగ, దుమ్ము, ధూళీ కణాలతో పరిసరాలు మసిబారడం వల్ల ఆర్థికనష్టంతో పాటు అనారోగ్యానికి గురువుతున్నారు. పరిశ్రమ విస్తరణ జరిగితే తీవ్ర కాలుష్యంతో ప్రజలు గ్రామల్లో ఉండలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను అనుమతులు ఇవ్వద్దని ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు లెనిన్, సురేష్, ప్రదిప్, వెంకన్న తదితరులు పాల్గోన్నారు..

# ఘనంగా రాజన్న కమలదళం సభ్యులు కట్ట శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కూకట్పల్లి రాజన్న కమలదళం సభ్యులు కట్ట శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన స్వగృహంలో కేక్ కట్ చేసి షాలువ కప్పి శంకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, వడ్డేపల్లి రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు,దుర్గాప్రసాద్ రావు, రమణారెడ్డి,సంతోష్, వినయ్, రామకృష్ణ చారి,ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ

**చేర్యాల,డిసెంబర్ 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ పరిధిలోని కొండపోచమ్మ పరిసరాల్లో నల్ల పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా, శుక్రవారం స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి అమ్మవారి ఆలయ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి అయ్యే నిధులు దాతల సహకారంతో ఆలయం నిర్మించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి భువనగిరి ఎంపీ సిటు కేటాయించాలి.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రదాత, జన హృదయ నేత కొమ్మూరి ప్రతాపరెడ్డికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీటు కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బి ఆర్ ఎస్ పార్టీ ఇలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యేగా ఉన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి, చేర్యాల ప్రస్తుత జనగామ నియోజకవర్గాన్ని సస్య శ్యామలం అయ్యేవిధంగా ప్రాజెక్టు నిర్మాణాలు చేసి కెనాల్ కాలువలు తవ్వించి, బీడు భూములకు నీటిని అందించి రైతుల కళ్ళల్లో రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి, భువనగిరి ఎంపీ సీట్ కేటాయించాలని అన్నారు. వారు ఎంపిక గెలిస్తే జనగామ నియోజకవర్గం అలాగే అన్ని నియోజకవర్గాలు అభివృద్ధికి నాంది పలుకుతుందని అన్నారు. వారికి ఎంపీ సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానం మీడియా ద్వారా కోరుతున్నట్టుగా వారు తెలిపారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానించిన ప్రజా ప్రతినిధులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం , జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ ,తాసిల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి,ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతి నిధులు అధికారులు శాలువులతో సత్కరించి సన్మానాలు చేశారు.



# మంత్రి తుమ్మల చొరవతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి మహర్దశ

## -మోడల్ మార్కెట్ గా రుపోందించుటకు టెక్నికల్ టీమ్ సర్వే



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశముల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరబాద్ వారు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ని మోడల్ మార్కెట్ గా రూపొందించుటలో భాగంగా గత రెండు రోజులు నుండి హైదరబాదు నుండి టెక్నికల్ టీమ్ (ఆర్కిటెక్చర్ బృందం) ఇంజినీర్స్ డ్రోన్ సర్వేయర్స్ వారు మిర్చి యార్డు అపరాల యార్డు పత్తి యార్డును మార్కెట్లో ఉన్న అన్ని రకాల కట్టడాలను సందర్శించి సర్వేచేశారు. మోడల్ మార్కెట్ కొరకు కావలసిన వనతులు గురించి అధికారులతో వ్యాపారులతో సమావేశము ఏర్పాటు చేసి రైతు విశ్రాంతి భవనంభోజనశాల అన్ని యార్డుల యందు విశాలమైన పెద్ద షెడ్లు వన్ వే గేట్లు ఖమ్మం మార్కెట్ ప్రాంగణములో ఉన్న సేట్ట్ వేర్ హౌజింగ్ గోదాములను స్వాధీనం పరుచుకొవడము కమీషన్దాదారుల కొరకు షాపులు గోదాములు సెంట్రల్ లైటింగ్స్ డ్రైనేజీలు శిధిలా వ్యవస్థలో ఉన్న కొన్ని పాత కట్టడాలను తొలగింపు క్యాంటీన్లు ఆఫీస్ కార్యాలయము ఫైర్ ఫైటింగ్ గేట్ ఎంట్రీ రూములు అన్ని యార్డుల నందు కంపూటర్ ల్యాబ్లు గ్రేడింగ్ ల్యాబ్లు మార్కెట్ కమిటీ చుట్టూ ఉన్న మార్కెట్ స్థలాలను కలపుకొని మార్కెట్ ని విస్తరించటము మొదలైన వాటి గురించి చర్చించారు. ఈ కార్యాక్రమంలో హైదరబాద్ నుండి ఆర్కిటెక్చర్ అర్బన్ ప్లానింగ్ కన్సల్టెంట్స్ బృందం చిలకమర్రి శ్రీకామల్ సుంకరా ప్రవిణ్ సుంకరా స్మితా ఇంజినీర్ ఉమామహేశ్వర రావు డ్రోన్ సర్వేయర్ పి శ్రీధర్ బాబు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్యక్షకార్యదర్శులు చిన్ని క్రిష్ణరావు మెంతుల శ్రీశైలం కోశాధికారి తల్లాడ రమేష్ ఉపాధ్యక్షులు జి వై నరేష్ సెక్రెటరీ మణ్యాం క్రిష్ణ, దిగుమతి శాఖ అధ్యక్షకార్యదర్శులు దిరిశాల వెంకటేశ్వర్లు ముత్యాం ఉప్పల్రావు ఎగుమతిశాఖ అధ్యక్షులు నల్లమల్ల ఆనంద్ అవరాల శాఖ కార్యదర్శి తేరాల ప్రవీణ్ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రక్షుల మల్లేశం గ్రేడ్-2 కార్యదర్శి బుక్యా బజార్ సహాయ కార్యదర్శి యండి వజీరుద్దీన్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ

**చేర్యాల,డిసెంబర్ 29 అక్షిత ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం జనవరి 7వ తేదీన ఉన్నందున, శుక్రవారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, హుస్నాబాద్ ఏసీబీ సతీష్, కలసి కళ్యాణము జరుగు తోట బావి, విఐపి పార్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను,టెంపుల్ ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పార్కింగ్ ప్రదేశాలు వీఐపీ దర్శనాల గురించి పోలీస్ అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. టెంపుల్ ఆవరణ కల్యాణోత్సవము జరుగు తోటబావి సమీపంలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవుని కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ప్రసన్నకుమార్, సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి. కొమరవెల్లి ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

**అక్షిత, చిట్యాల:**

చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చిన ఆయనను పాలకవర్గం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ అభివృద్ధి పనులు ఇంకా చేయాల్సి ఉందని వాటికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అధికారులు, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ రామ దుర్గారెడ్డి కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, జడల పూలమ్మ, సిల్వేరు మౌనిక, జమాండ్ల జయమ్మ, పందిరి గీత, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి-ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్

**చేర్యాల,డిసెంబర్ 29 అక్షిత ప్రతినిధి:**

జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం చేర్యాల మండలంలోని నాగపురి మరియు గర్జకుంట గ్రామాల్లో స్థానిక ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమం యొక్క ఉద్దేశము ప్రజల కి వివరించి ఏర్పాట్లలో భాగంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేశ్వర్రాజేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో మహబూబ్ అలి, మండల స్పెషల్ ఆఫీసర్ ఓబులేష్, విద్యుత్ శాఖ ఏఈ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపనేని



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గ 40వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్ నూతన గృహ ప్రవేశ మహొత్సవం అయ్యప్ప పడి పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించిన నోడల్ అధికారి వాకాటి కరుణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రజా పాలన కార్యక్రమం ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి వాకాటి కరుణ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.

